అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 159 | 02-09-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



## తదుపరి అమెరికా అధ్యక్షుడు ఎవరు?

**తెరపైకి రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేరు**

**ఇప్పుడే అలాంటి చర్చ అవసరం లేదన్న ట్రంప్**

అమెరికా తదుపరి అధ్యక్షుడిగా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేరు తెరపైకి వస్తున్న వేళ డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2028 ప్రెసిడెంట్ ఎలక్షన్స్‌లో పోటీచేసే అవకాశాలపై మాట్లాడిన అగ్రరాజ్య అధ్యక్షుడు.. ఆ విషయమై ఇప్పుడే చర్చ అక్కర్లేదని సమాధానాన్ని దాటవేశారు. 'హెగ్సెత్ అద్భుతంగా పనిచేస్తున్నారు. అయితే ఇలాంటి విషయాల గురించి మాట్లాడేందుకు ఇది తొందరపాటు చర్య అవుతుంది. ముందుగా నవంబర్‌లో జరిగే మధ్యంతర ఎన్నికలను పూర్తి చేయాలి' అని ట్రంప్ అన్నారు. యూఎస్ ప్రెసిడెంట్‌గా రెండు పర్యాయాలు మాత్రమే కొనసాగే అవకాశమున్న ట్రంప్.. 2029లో ఆ పదవి నుంచి తప్పుకోనున్నారు.

2



## భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

'ఆపరేషన్ సిందూర్'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వీటి అవసరాలు పెంచుకోవాలని భారత రక్షణశాఖ నిర్ణయించినట్లు సమాచారం. భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించి నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన్'గా పిలుస్తున్న ఎస్-400.. గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది.

2



## జిడిపి వృద్ధిరేటు గణాంకాల గారడీ

భారత దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించిందన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. అవన్నీ ప్రచారార్భాటమేనని కొట్టిపారేశారు. గణంకాల గారడీతో మోదీ ప్రభుత్వం ప్రజలను భ్రమల్లో ముంచెత్తు తోందని ఎంపీ జైరాం రమేశ్ ఆరోపించారు.



2 లో..

# స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

- బంగారాన్ని అనవసరంగా కొనకండి
- డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు
- దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు

భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విష యం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు.

## కాంగ్రెస్‌లో చేరేందుకు ఎవరు ప్రయత్నించారు?

**కవిత దొంగచాటుగా కాంగ్రెస్‌లో ప్రవేశించే యత్నం చేయలేదా**

**ఎవరి స్వలాభం కోసం ఆమె విమర్శలు చేస్తున్నారో తెలుసు**

**కష్టకాలంలో మేము మాత్రమే కెసిఆర్‌ను వెన్నంటి ఉన్నాం**

**కవిత వ్యాఖ్యలపై మండిపడ్డ మాజీ మంత్రి వేముల**



2

కాంగ్రెస్‌లో చేరేందుకు పలువురిని కలిసి రాయబేరాలు నడిపిన కవిత తనను విమర్శించడం విడ్డూరంగా ఉందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కెసిఆర్‌కు నమ్మకబంట్లుగా ఉన్న వారిని విడదీసి పార్టీని బలహీన పర్చాలన్న ఎజెండాతో కవిత పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు.



2

## ఇండిగో విమానం ఇంజన్‌లో సాంకేతిక లోపం

గోవా నుంచి ఢిల్లీ బయలుదేరిన ఇండిగో విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. మంగళవారం ఉదయం 9.15 గంటలకు గోవా ఎయిర్ పోర్ట్ నుంచి విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఈ సాంకేతిక లోపం ఏర్పడింది. ఈ విషయాన్ని గుర్తించిన విమానం పైలట్ వెంటనే మనోహర్ ఎయిర్ పోర్ట్ అధికారులకు తెలియజేశారు.

## యధావిధిగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

**సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించిన హైకోర్టు**

హైదరాబాద్,

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. పథకాల అమలుపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం రద్దు చేసింది. పథకాలపై స్టే విధించడాన్ని సవాల్‌చేస్తూ ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలుపై హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ పథకాల నిమిత్తం ప్రభుత్వం 2014 నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్‌చేస్తూ న్యాయవాది విజయ్‌గోపాల్ వ్యక్తిగత హోదాలో దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో పథకాల అమలును నిలిపివేస్తూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ 2014 నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలపై పిటిషన్ దాఖలైందన్నారు. ఈ పథకాల అమలు.. పిటిషనర్‌పై ఎలాంటి ప్రభావం చూపడంలేదని, అతని హక్కులకూ భంగం వాటిల్లలేదని, అంతేకాకుండా పథకం లబ్దిదారు కూడా కాదన్నారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని పేర్కొన్నారు. షాదీ ముబారక్ లాంటి పథకాన్ని సుప్రీంకోర్టు అనుమతించిందని, అలాంటిదే కల్యాణలక్ష్మి పథకమన్నారు. ఈ పిటిషన్ సింగిల్ జడ్జి వద్ద విచారణార్హం కాదని, ప్రభుత్వ విధాన నిర్ణయాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించే పరిధి ఈ డివిజన్ బెంచ్‌కు ఉందన్నారు. పథకం అమలుపై ఉన్న మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరారు.

## ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలి: పొన్నం ప్రభాకర్

సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సమావేశం జరిగిందని.. ఉత్సవాల ప్రశాంతంగా జరగడంపై చర్చించినట్లు చెప్పారు. సామూహిక ఉత్సవాలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గణేశ్ మండపాల నిర్వహణ, శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించామన్నారు. భక్తులకు మొక్కల పంపిణీ చేయాలని, కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు.



2



## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హై కోర్టులో ఊరట

వార్త 2లో




2

## ట్రంప్ సర్కారు కొత్త ప్రతిపాదన.. హెచ్-4 వీసాదారులకూ షాక్ తప్పదా?

# తదుపరి అమెరికా అధ్యక్షుడు ఎవరు?

### తెరపైకి రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేరు

### ఇప్పుడే అలాంటి చర్చ అవసరం లేదన్న ట్రంప్

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా తదుపరి అధ్యక్షుడిగా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేరు తెరపైకి వస్తున్న వేళ డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2028 ప్రెసిడెంట్ ఎలక్షన్స్‌లో పోటీచేసే అవకాశాలపై మాట్లాడిన అగ్రరాజ్య అధ్యక్షుడు.. ఆ విషయమై ఇప్పుడే చర్చ అక్కర్లేదని సమాధానాన్ని దాటవేశారు. 'హెగ్సెత్ అద్భుతంగా పనిచేస్తున్నారు. అయితే ఇలాంటి విషయాల గురించి మాట్లాడేందుకు ఇది తొందరపాటు చర్య అవుతుంది. ముందుగా నవంబర్‌లో జరిగే మధ్యంతర ఎన్నికలను పూర్తి చేయాలి' అని ట్రంప్ అన్నారు. యూఎస్ ప్రెసిడెంట్‌గా రెండు పర్యాయాలు మాత్రమే కొనసాగే అవకాశమున్న ట్రంప్.. 2029లో ఆ పదవి నుంచి తప్పుకోనున్నారు. దీంతో ఆయన 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' ఉద్యమాన్ని ముందుకు నడిపించే తదుపరి నేత ఎవరన్న దానిపై రిపబ్లికన్ పార్టీలో చర్చ జోరందుకుంది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్లు ఇప్పటికే వినిపిస్తున్నా.. తాజాగా ఆ లిస్ట్‌లో హెగ్సెత్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఇటీవల ఐయోవా స్టేట్ ఫెయిర్‌లో రిపబ్లికన్ల తరఫున హెగ్సెత్ ప్రచారం చేయడం ఈ ఊహాగానాలకు బలం చేకూర్చినట్లైంది. అయితే ఈ వార్తలను హెగ్సెత్ ఖండించారు. అవి '100 శాతం అవాస్తవం' అని సోషల్ మీడియాలో పేర్కొన్నారాయన. హెగ్సెత్ గతంలో ఆర్మీ నేషనల్ గార్డ్‌లో పనిచేశారు. అనంతరం ఫాక్స్ న్యూస్ ఛానల్‌లో టీవీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వంలో రక్షణ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే ఆయన రాజకీయ భవితవ్యంపై ట్రంప్ మరింత ఆసక్తికరంగా స్పందించారు. 'ప్రస్తుతం ఆయనకు సైన్యం, సైనికుల సంక్షేమం తప్ప మరేదీ ముఖ్యం కాదు' అని వ్యాఖ్యానించారు. మరోవైపు 2028 అధ్యక్ష ఎన్నికల కోసం పలువురు నేతలు ఇప్పటికే అంతర్గతంగా సన్నాహాలు ప్రారంభించి ఉండొచ్చని ట్రంప్ చెప్పారు. ఏది ఏమైనా ట్రంప్ వారసుడిగా అధికారికంగా ఎలాంటి నిర్ణయం ప్రకటించనప్పటికీ.. జేడీ వాన్స్, మార్కో రూబియో, హెగ్సెత్ వంటి పేర్లు వినిపిస్తుండటం రిపబ్లికన్ పార్టీలో 2028 పోరుపై ఆసక్తి రేపుతోంది.

# భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

### రష్యాతో డీల్ కుదుర్చుకోనున్న భారత్

**న్యూఢిల్లీ,**

'ఆపరేషన్ సిందూర్'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వీటి అవసరాలు పెంచుకోవాలని భారత రక్షణశాఖ నిర్ణయించినట్లు సమాచారం. భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించి నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన్'గా పిలుస్తున్న ఎస్-400.. గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది. శత్రువుల వైపు నుంచి వచ్చిన ప్రమాదాలను విజయవంతంగా అడ్డుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. ఎస్-400 పనితీరుకు సంబంధించి పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా గతంలో ఓ పోడ్‌కాస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన నిఘా విమానాన్ని 314 కి.మీ. దూరంలో ఎస్-400 కూల్చివేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత దూరంలో భూమి నుంచి ప్రయోగించిన గగనతల రక్షణ క్షిపణి లక్ష్యాన్ని ఛేదించడం అత్యంత అరుదని నాడు రక్షణ రంగంలో చర్చ కూడా జరిగింది. ఎస్-400 అనేది ఒకే మిసైల్ కాదు. ఇందులో అత్యాధునిక రాడార్లు, కమాండ్ వ్యవస్థలు, వివిధ రకాల క్షిపణులు వంటి అనేక భాగాలుంటాయి. వీటిలోని కొన్ని క్షిపణులకు 400 కి.మీ. వరకు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటుంది. దీంతో శత్రు విమానాలు భారత గగనతలానికి చేరకముందే వాటిని గుర్తించి ఎదుర్కోగలవు. ఈ కారణంగానే భారత్ తన బహుళస్థాయి వైమానిక రక్షణ వ్యవస్థలో ఎస్-400కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. 2018లో కుదిరిన తొలి ఒప్పందం ప్రకారం.. భారత్ మొత్తం 5 ఎస్-400 యూనిట్లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఇప్పటివరకు 4 యూనిట్లు భారత్‌కు అందాయి. ఇంకో యూనిట్ నవంబర్ నాటికి అందే అవకాశముంది. తాజాగా మరో 5 యూనిట్ల కోసం భారత్ ఆసక్తి చూపుతోందని సమాచారం.

# జిడిపి వృద్ధిరేటు గణాంకాల గారడీ

### ధరలు మోత మోగిస్తుంటే..వృద్ధి ఎలా సాధ్యం

### ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ జైరామ్ రమేశ్

**న్యూఢిల్లీ,**

భారత దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించిందన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. అవన్నీ ప్రచారార్భాటమేనని కొట్టిపారేశారు. గణంకాల గారడీతో మోదీ ప్రభుత్వం ప్రజలను భ్రమల్లో ముంచెత్తు తోందని ఎంపీ జైరాం రమేశ్ ఆరోపించారు. దేశంలో పెట్టుబడులు, వినియోగం మందగించాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 'హై వోల్టేజ్' ధరల భారాన్ని సామాన్యులపై మోపుతోందని ఆరోపించారు. ముడిసరకుల ధరలు పెరగడంతో సామాన్యుల సొంతింటి కలలు కల్లలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధరాభారం కేవలం వంటింటికే పరిమితం కాలేదని అన్నారు. రాగి వైర్ ధర రూ. 850 నుంచి రూ. 1,700 కి, అల్యూమినియం ధర రూ. 350 నుంచి రూ. 650 కి చేరిందని వెల్లడించారు. 1,000 చదరపు అడుగుల ఇంటికి వైరింగ్ ఖర్చు రూ. 50 వేల నుంచి లక్ష రూపాయిలకు పెరిగిందని చెప్పారు. హోమ్ అప్లయన్సెస్, ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్లు, సోలార్ ప్యానెళ్ల ధరలు 10 నుంచి 20 శాతం వరకు పెరిగాయని అన్నారు. స్విచ్ సాకెట్లు, మెయిన్ లైన్ కేబుల్స్, టైల్స్, కార్మికులు ఖర్చు ఇలా అన్ని పెరిగాయని అన్నారు. ధరాభారం అన్ని వైపుల నుంచి ప్రజలకు షాకులిస్తోందని వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా కూడా మోదీ ప్రభుత్వం మాత్రం వాస్తవాలను మరుగున పరిచి, గణాంకాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ఉందని మండిపడ్డారు. త్రైమాసిక జీడీపీ గణాంకాలు దేశంలోని పరిస్థితుల్ని తప్పుగా చూపిస్తున్నాయని అన్నారు. వీక్ సెంటిమెంట్‌ను ప్రతిఫలించట్లేదని చెప్పారు. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత జీడీపీ 7.8 శాతం వృద్ధి సాధించడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. భారత్ ప్రగతిబాటలో దూసుకుపోతుంటే నిరాశావాదులు మాత్రం అసత్యాలను ప్రతిధ్వనిస్తున్నారని విమర్శించారు. ఈ వృద్ధి రేటు భారతీయుల సమష్టి శక్తికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ వృద్ధి రేటుకు కొనసాగించేందుకు భారతీయులు దేశీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా సూచించారు.

# ఇండిగో విమానం ఇంజన్‌లో సాంకేతిక లోపం

### అత్యవసరంగా గోవాలోనే ల్యాండింగ్

**న్యూఢిల్లీ,**

గోవా నుంచి ఢిల్లీ బయలుదేరిన ఇండిగో విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. మంగళవారం ఉదయం 9.15 గంటలకు గోవా ఎయిర్ పోర్ట్ నుంచి విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఈ సాంకేతిక లోపం ఏర్పడింది. ఈ విషయాన్ని గుర్తించిన విమానం పైలట్ వెంటనే మనోహర్ ఎయిర్ పోర్ట్ అధికారులకు తెలియజేశారు. వారి అనుమతితో ఈ విమానాన్ని అత్యవసరంగా గోవా ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ చేశారు. దీంతో విమానంలోని ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇండిగో విమానం అత్యవసర ల్యాండింగ్ నేపథ్యంతో గోవా ఎయిర్‌పోర్టులో అధికారులు ఫుల్ ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ విమానంలోని ప్రయాణికులను ఢిల్లీ తరలించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్నట్లు ఇండిగో యాజమాన్యం ఈ సందర్భంగా వెల్లడించింది. అందుకోసం మరో విమానాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఇండిగో తెలిపింది. విమానం టేకాఫ్ అయిన ఐదు నిమిషాలకే ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తినట్లు పైలట్లు కనుగొన్నారని వివరించింది. విమానంలో ఏర్పడిన సమస్యను గుర్తించే పనిలో సాంకేతిక సిబ్బంది ఉన్నారని పేర్కొంది. ప్రయాణికులతోపాటు విమాన సిబ్బందికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని ఇండిగో సంస్థ తెలిపింది.

# స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

### బంగారాన్ని అనవసరంగా కొనకండి

### డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి

### దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు

### దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం

### ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్



వృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్య్రం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

# కాంగ్రెస్‌లో చేరేందుకు ఎవరు ప్రయత్నించారు?

### కవిత దొంగచాటుగా కాంగ్రెస్‌లో ప్రవేశించే యత్నం చేయలేదా

### ఎవరి స్వలాభం కోసం ఆమె విమర్శలు చేస్తున్నారో తెలుసు

### కష్టకాలంలో మేము మాత్రమే కెసిఆర్‌ను వెన్నంటి ఉన్నాం

### కవిత వ్యాఖ్యలపై మండిపడ్డ మాజీ మంత్రి వేముల

**నిజామాబాద్,**

కాంగ్రెస్‌లో చేరేందుకు పలువురిని కలిసి రాయబేరాలు నడిపిన కవిత తనను విమర్శించడం విడ్డూరంగా ఉందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కెసిఆర్‌కు నమ్మకబంట్లుగా ఉన్న వారిని విడదీసి పార్టీని బలహీన పర్చాలన్న ఎజెండాతో కవిత పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. కవితను కేసీఆర్‌ను కలపడానికి ప్రయత్నం చేసిన, విడగొట్టడానికి ప్రయత్నం చేసిన విషయం కేసీఆర్‌కు బాగా తెలుసు. పార్టీ లైన్ దాటిన తర్వాత కేసీఆర్ కవితను పార్టీ నుంచి వేటు వేశారని అన్నారు. నేను, మా తండ్రి వేముల సురేందర్‌రెడ్డి టీఆర్ఎస్ పార్టీకి వ్యవస్థాపక సభ్యులం. 2001 తెలంగాణ ఆవిర్భావానికి ముందే టీఆర్ఎస్ పార్టీలో ఉన్నాం. టీఆర్ఎస్ అంటేనే ప్రశాంత్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి అంటేనే టీఆర్ఎస్ పార్టీ. కవిత మధ్యలో వచ్చింద్రు.. మధ్యలో పోయింద్రని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీతో నేను మంతనాలు చేశానని అంటున్న కవిత.. ఇప్పుడు కష్టకాలంలో కేసీఆర్ వెంట ఉన్నది నేనా.. కవితనా? అసెంబ్లీలో, అసెంబ్లీ బయట, జిల్లాలో రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నది నేనా.. కవితనా? అని ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు. లక్ష్మీనరసింహస్వామి సన్నిధానంలో ఉన్న నేను కాంగ్రెస్‌లోని ఎవరితో మంతనాలు చేయలేదు. కవిత కాంగ్రెస్‌తో మంతనాలు చేయలేదని చెప్పగలరా? కవిత రహస్యంగా కాంగ్రెస్ నాయకులతో మంతనాలు చేయలేదని చెప్పగలరా? అని ప్రశ్నించారు. నిరాధారమైన ఆరోపణలు ఎవరి లాభం కోసం కవిత చేస్తున్నారు? స్వలాభం కోసం వ్యక్తిగత ప్రతిష్టలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదు. నాపై నిరాధారమైన ఆరోపణలు చేసే హక్కు కవితకు లేదని అన్నారు. మొదటి నుంచి టీఆర్ఎస్ పార్టీకి వ్యవస్థాపక సభ్యులుగా ఉన్న వారిని కవిత టార్గెట్ చేస్తున్నారు. కేసీఆర్‌కు దగ్గరగా ఉన్న వారిని కవిత టార్గెట్ చేస్తుంది. ప్రత్యక్షంగా మా నాయకత్వాన్ని బలహీనపరిచి, పరోక్షంగా అధికార పార్టీకి కవిత న్యాయం చేస్తుందని ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. కవిత సభలో కన్నీళ్లు పెట్టుకోవడంపై స్పందిస్తూ.. రాజకీయంగా సింపతిని గెయిన్ చేయడానికి అని అర్థం అవుతుంది. అది ఆమె విజ్ఞతకు వదిలేస్తున్నాం. కవిత చేసే ఈ పనుల వల్ల కేసీఆర్ ఎంత మనోవేదనకు గురవుతున్నారో బిడ్డగా ఆమె ఆలోచించడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్. ఆయనపైన, కేటీఆర్‌పైన విమర్శలు చేయగా లేనిది మాపై చేయడం పెద్ద ఆశ్చర్యాన్ని కలిగించలేదు. కానీ బాధగా అనిపించింది. సొంత లాభం కోసం కవిత మాట్లాడటం పెద్ద బాధగా అనిపించలేదని ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కవితను రెండుసార్లు ఎమ్మెల్సీగా చేయడంలో నా పాత్ర ఏందో కేసీఆర్‌కు బాగా తెలుసు. కవితపై మొన్నటి వరకు కేసీఆర్ బిడ్డగా గౌరవం ఉండేది. నిన్నటి మాటలతో ఆ గౌరవాన్ని కవిత పోగొట్టుకుందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. వేముల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో లింబాద్రి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రయోజనాలను సూచించే 'బాకీ కార్డులకు' ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆ హామీలను అమలు చేస్తామని చెప్పిందని ప్రశాంత్‌రెడ్డి అన్నారు. 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల్లో అనేక హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీల ద్వారా ఎంత మేర బాకీ పడిందో ప్రజలకు తెలియజేస్తూ, ఇచ్చిన హామీలను ఇకనైనా నెరవేర్చాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేసేందుకు బీఆర్ఎస్ చేపట్టిన 'బాకీ కార్డుల పూజ' కార్యక్రమంలో రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు తదితర వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజల ముందుంచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలి: పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,**

సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సమావేశం జరిగిందని.. ఉత్సవాల ప్రశాంతంగా జరగడంపై చర్చించినట్లు చెప్పారు. సామూహిక ఉత్సవాలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గణేశ్ మండపాల నిర్వహణ, శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించామన్నారు. భక్తులకు మొక్కల పంపిణీ చేయాలని, చేనేత కండువాలు వాడాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితిని కోరామన్నారు. మట్టి వినాయకులను వాడి... పర్యావరణాన్ని కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. బోనాల ఉత్సవాల సమయంలో మంచి వర్షాలు కురవాలని అన్ని ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు. వినాయక మండపాల్లో ఎల్‌నినో కష్టాల నుంచి గట్టెక్కించి.. మంచి వర్షాలు కురవాలని పూజలు చేయాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితికి ప్రభుత్వం నుంచి సూచించామన్నారు. కోర్టులను గౌరవిస్తూనే ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హై కోర్టులో ఊరట

**హైదరాబాద్,**

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసులో ఆయనపై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆర్డర్‌ను డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 3వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. అప్పటి వరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని మార్చాలనే సింగిల్ బెంచ్ ఆర్డర్‌ను తాత్కాలికంగా డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి ఆదేశాల వరకు లోతుకుంటా భూముల జోలికి వెళ్లవద్దని హై కోర్టు స్పష్టం చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తరఫున హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై అప్పీల్‌కు హైడ్రా కమిషనర్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇదే కేసులో రంగనాథ్‌ని తప్పించి మరో అధికారిని నియమించాలని సింగిల్ జడ్జి గతంలో తీర్పునిచ్చారు. ఈ క్రమంలోనే సింగిల్ జడ్జి తీర్పుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు.

# ట్రంప్ సర్కారు కొత్త ప్రతిపాదన.. హెచ్-4 వీసాదారులకూ షాక్ తప్పదా?

**ఇంటర్నెట్ డెస్క్:**

అమెరికాలో ఉపాధి పొందుతున్న విదేశీయులకు షాకిచ్చే మరో ప్రతిపాదనను ట్రంప్ సర్కారు సిద్ధం చేసింది. హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములకు ఉద్యోగానుమతిని నిలిపివేసే ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. హెచ్-1బీ వీసాదారుల జీవితభాగస్వాములు హెచ్-4 వీసా సాయంతో అమెరికాకు వెళతారన్న విషయం తెలిసిందే. ఆ తరువాత అక్కడ ఎంప్లాయ్‌మెంట్ ఆథొరైజేషన్ డాక్యుమెంట్ (ఈఏడీ) సాయంతో ఉపాధి పొందుతారు. అయితే, హెచ్-4 వీసాదారులకు అమెరికాలో ఉపాధికి అర్హత లేకుండా చేసే ప్రతిపాదన డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) తెరపైకి తెచ్చింది. ఉపాధి పొందేందుకు అర్హత ఉన్న విదేశీయుల జాబితా నుంచి హెచ్-4వీసాదారులను తొలగించాలన్నది ఈ ప్రతిపాదన సారాంశం. అయితే, ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఈ అంశాన్ని ప్రజల ముందుకు ఎప్పుడు తెస్తారనే విషయంలో ఎలాంటి టైమ్ టేబుల్ ప్రభుత్వం నిర్ణయించలేదు. 2017లోనే ట్రంప్ సర్కారు హెచ్-4 వీసాదారులపై ఆంక్షలకు ప్రయత్నించింది. హెచ్-4 వీసాదారులకు అమెరికాలో జాబ్స్‌కు అర్హత లేకుండా చేద్దామనుకుంది. కానీ వివిధ కారణాలతో 2021లో ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకుంది.




# క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రజా ప్రభుత్వం: పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

## 70వ అండర్-14, అండర్-16 స్కూల్ గేమ్స్ ఇంటర్ కాంపిటీషన్ ప్రారంభం

**హైదరాబాద్ కరస్పాండెంట్: ( అక్షర కలం : సెప్టెంబర్ 1 ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజా ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో క్రీడారంగంలో అనేక విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ, హైదరాబాద్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 70వ అండర్-14, అండర్-16 బాలుర మరియు బాలికల స్కూల్ గేమ్స్ ఇంటర్ కాంపిటీషన్ పోటీలను మంగళవారం ఆయన రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లుగానే క్రీడారంగ అభివృద్ధికి కూడా విశేష కృషి చేస్తోందన్నారు. తనకు





ఎన్ని పదవులు వచ్చినా కరాటే క్రీడాకారుడిగా చెప్పుకోవడంలో గర్వంగా భావిస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారుడు కావడం సంతోషకరమని, క్రీడల పట్ల ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమన్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో రాణిస్తే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఆయన అన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాఠశాల స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు క్రీడలకు అపూర్వ ప్రాధాన్యత లభిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, క్రీడాకారుల ప్రోత్సాహం, ప్రతిభా వికాసానికి అనేక కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్‌లో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కోసం విద్యార్థులు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని, పీఈటీలు విద్యార్థులను మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలోని వివిధ క్రీడా సంఘాలు నిర్వహించే కార్యక్రమాలకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, డీవైఈఓ గోకుల్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాక్ బాల్ క్రీడాకారుడు గోపాల్ యాదవ్ ను అభినందించిన ఎంపీ రఘునందన్ రావు

**మేడ్చల్, సెప్టెంబర్ 01, (అక్షరకలం):**




ఇటీవల జరిగిన దక్షిణాసియా రాక్‌బాల్ టోర్నమెంట్‌లో భారత జట్టు విజయానికి విశేషంగా కృషి చేసి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన మేడ్చల్ జిల్లా పూడూరు గ్రామానికి చెందిన జాతీయ క్రీడాకారుడు ఇటబోయిన గోపాల్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావును వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన గోపాల్ యాదవ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి జట్టు విజయంలో భాగస్వామి కావడం గర్వకారణమని అన్నారు. తెలంగాణ యువత క్రీడల్లో రాణిస్తూ దేశానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. గోపాల్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ పోటీల్లో విజయాలు సాధించి దేశానికి మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల బీజేపీ సీనియర్ నాయకులు రుక్మేంధర్,గ్రామస్తులు నీరుడి మహేష్,దేవక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మన భూములను మన చర్మకార జాతి అభివృద్ధికి ఉపయోగించుకుందాం:

### మానకొండూరు ఎమ్మెల్యే తెలంగాణ స్టేట్ ఎస్సీ విభాగం చైర్ పర్సన్ కవ్వంపల్లి సత్యనారాయణ:

**హైదరాబాద్ కరస్పాండెంట్: ( అక్షర కలం : సెప్టెంబర్ 1,)**

మన జాతి కోసం కేటాయించిన చర్మకార భూములను మన జాతి అభివృద్ధి కోసమే ఉపయోగించుకుందాం అని మానకొండూరు ఎమ్మెల్యే, తెలంగాణ స్టేట్ ఎస్సీ విభాగం చైర్ పర్సన్ కవంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం నాడు హైదరాబాద్ గచ్చిబౌలిలోని లెదర్ ఇండస్ట్రీల భూముల సందర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవంపల్లి సత్యనారాయణ, మరియు గౌరవ అతిథిగా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింద కాసిం గారు, మరియు ఎస్సీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ ఆరేపల్లి రాజేందర్, మాదిగ మహాశక్తి నాయకుడు ముంజగల విజయకుమార్, తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రగిరి సత్యనారాయణ లు పాల్గొన్నారు. సమావేశానికి ముందుగా లీడ్ క్యాప్ కు సంబంధించిన ఎండి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో కవ్వంపల్లి సత్యనారాయణ, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ కాసింతోపాటు అనేక చర్మకార సంఘాల నాయకులతో కలిసి శిథిలావస్థలో ఉన్న లీడ్ క్యాప్ నిర్మాణాలను, భూములను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లిడ్ కాప్ కు సంబంధించిన ఎండి ప్రశాంత్ కుమార్ అక్కడి భూముల పరిస్థితులను శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల గురించి పూర్తి సమాచారాన్ని సభాముఖంగా వివరించారు. అనంతరం సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ స్టేట్ ఎస్సీ విభాగ చైర్ పర్సన్ కవంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ లెదర్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనేది మాదిగల జాతికి చిహ్నమని అన్నారు. అలాంటి చర్మకార జాతికి సంబంధించిన భూములను చర్మకార జాతి అభివృద్ధి కోసం ఉపయోగించేలా కృషి చేస్తామని అన్నారు. మాదిగ మరియు మాదిగ ఉప కుల చర్మకార జాతుల అభివృద్ధి కోసం గతంలో రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో కేటాయించిన భూముల పరిరక్షణ





కోసం అందరితో కలిసి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చర్మకార భూముల పరిరక్షణ కోసం, వాటి ద్వారా చర్మకార ఆర్టీజియన్ల అభివృద్ధి కోసం రాష్ట్ర ఒక డెలిగేషన్ ఏర్పాటు చేసి రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి చర్చించి పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వాలు చర్మకారుల అభివృద్ధి కోసం కంటి తుడుపు చర్యలే తీసుకున్నారని మాదిగ చర్మకారుల అభివృద్ధి కోసం ఏమాత్రం కృషి చేయలేదని అన్నారు. అనంతరం గౌరవ అతిథిగా పాల్గొన్న ఓయూ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ కాసిం గారు మాట్లాడుతూ, మన మాదిగ జాతికి కేటాయించిన భూములను ఇతర జాతుల అభివృద్ధి కోసం కేటాయించడం అన్యాయమన్నారు. మన దళితులకు చెందిన భూములను తీసుకొని అనేక వేదికలు, వైకుంఠ ధామాలను నిర్మించడం సరికాదన్నారు మన భూములను అత్యంత జనాభా కలిగిన మన మాదిగ, మాదిగ ఉప చర్మకారుల అభివృద్ధి కోసమే కేటాయించడానికి మనమంతా నడుం బిగించాలన్నారు. ఇక్కడి భూమిలో మాల్ కోసం కేటాయించిన దానిలో మాదిగ జాతికి 50 శాతం వాటా కల్పించాలన్నారు. మాదిగ జాతులకు కాకుండా ఇతర కులాలకు చెందిన వారికి పెట్రోల్ బంకు ఇచ్చిన అగ్రిమెంట్ జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 94 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ లీడ్ క్యాప్ భూ విస్తీర్ణం గతంలో 84 ఎకరాలు ఉండగా, వాటి పరిరక్షణ లోపంతో నేడు 40 ఒక ఎకరాలుగా మిగిలింది అన్నారు. ఈ భూముల పరిరక్షణ, మరియు పరిష్కారం కోసం గణాంకాలు చరిత్ర అవసరమన్నారు. గతంలో డప్పు చెప్పు లకు పెన్షన్ ప్రస్తావన తీసుకొచ్చి కూడా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు అన్నారు. ప్రస్తుతం ఇక్కడి విలువైన భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవడం కోసం మనమంతా ఏకతాటి పైకి రావాలన్నారు. అందరూ ఒకటై సంస్థను కాపాడుకుందాం జాతిని నిలబెడదామన్నారు.

అనంతరం తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రగిరి సత్యనారాయణ ముఖ్యఅతిథి కవంపల్లి సత్యనారాయణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడుతూ మాదిగల తో పాటుగా మాదిగ ఉపకులాలైన మోచీ జాతుల అభివృద్ధి కోసం కూడా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. చర్మకార జాతుల అభివృద్ధి కోసం గచ్చిబౌలి లో ఉన్న లిడ్ క్యాప్ భూములను సందర్శించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో అనేక చర్మకార సంఘాల నాయకులు పల్లెల వీరస్వామి, బెజ్జంకి రాంబాబు, జాన్ దర్శనం, నల్ల మాణిక్యరావు, ఓం ప్రకాష్, వర్షపాక నరసింహ, శివ మాన్ కార్, బొజ్జోల్ల యాదగిరి, సల్లా సతీష్, బలరాం ఉత్కార్, చిరాగలి రాము, పాల్గొన్నారు.

## ఆప్యాయతకు కేరాఫ్‌గా వృద్ధాశ్రమం

### వృద్ధులు, దివ్యాంగులకు మెరుగైన వసతులు కల్పించాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, సెప్టెంబర్01 ( అక్షర కలం ):**

కార్ఖానాగడ్డలోని ప్రభుత్వ వృద్ధులు, దివ్యాంగుల వసతిగృహాన్ని మరింత సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం వసతిగృహాన్ని సందర్శించిన ఆమె వృద్ధులు, దివ్యాంగులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. అనంతరం కొనసాగుతున్న ఆధునీకరణ, పెయింటింగ్ పనులను పరిశీలించారు. వసతిగృహంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన మరమ్మతులకు ఫేజ్-2 కింద మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఇందుకు ప్రతిపాదనలు, అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతిని ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగులకు భద్రత, సౌకర్యం, ఆత్మీయత కలిగేలా వసతిగృహాన్ని తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వార్డెన్ రాధిక, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు, ప్రీ-ప్రైమరీ కేంద్రాల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారించాలి -- జిల్లా అదనపు కలెక్టర్ ( ఎల్ బి ) డాక్టర్ కే. కిరణ్మయి

**అక్షర కలం రంగారెడ్డి**

చౌదరిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రీ-ప్రైమరీ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) డాక్టర్ కే. కిరణ్మయి మంగళవారం సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయిలు, మౌలిక వసతులు తదితర అంశాలను ఆమె పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా ప్రగతి, అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు చేపడుతున్న చర్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని నిరంతరం పర్యవేక్షించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను



అవలంబించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం ప్రీ-ప్రైమరీ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ చిన్నారులకు అందిస్తున్న బోధన, ఆటలు, అభ్యసన కార్యకలాపాలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. చిన్నారుల వయస్సుకు అనుగుణంగా ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణంలో అభ్యసన కు అనుకూలమైన కార్యకలాపాలను నిర్వహిస్తూ నాణ్యమైన ప్రీ-ప్రైమరీ విద్యను అందించాలని సూచించారు. ఇంద్రా నగర్ గ్రామ సభలో పాల్గొన్న అదనపు కలెక్టర్ అనంతరం ఇంద్రా నగర్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) డాక్టర్ కే. కిరణ్మయి పాల్గొన్నారు. గ్రామ సభలో చర్చించిన గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, వివిధ ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలను ఆమె సమీక్షించారు. గ్రామ సభలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, అభ్యర్థనలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, పారదర్శకంగా మరియు నిర్దేశిత గడువులోగా అమలు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## “కష్టపడి చదువుకోండి.. కలలను సాకారం చేసుకోండి”..

### విద్యార్థులకు కలెక్టర్ చిత్రా మిశ్రా ఆత్మీయ దిశానిర్దేశం

**కరీంనగర్, సెప్టెంబర్01 ( అక్షర కలం ):**

కళాశాలలోని వసతులను పరిశీలిస్తూ.. విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ.. వారితో ఆప్యాయంగా ముచ్చటిస్తూ.. వారి భవిష్యత్ లక్ష్యాలపై దిశానిర్దేశం చేస్తూ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆత్మీయత చాటారు. విద్యార్థులతో కలిసిమెలిసి మాట్లాడిన ఆమె.. వారి సమస్యలను తెలుసుకుని, “కష్టపడి చదువుకోండి.. ఉన్నత లక్ష్యాలను సాధించండి.. మీ కలలను సాకారం చేసుకోండి” అంటూ వారిలో ఆత్మవిశ్వాసం నింపారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూరులోని సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలను కలెక్టర్ చిత్రా మిశ్రా మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం తయారు చేస్తున్న వంటలను



పరిశీలిస్తూ.. ఏం కూర వండుతున్నారని అడిగి తెలుసుకున్నారు. అన్నం నాణ్యతను పరిశీలించారు. అనంతరం స్టోర్ రూమ్‌ను సందర్శించి కూరగాయలు, పండ్లు, ఇతర సామగ్రిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. “ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? భోజనం బాగుంటుందా? మెనూ ప్రకారం పెడుతున్నారా. చదువు ఎలా సాగుతోంది? యూనిఫామ్స్, పుస్తకాలు వచ్చాయా?” అంటూ ఒక్కో అంశంపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను ఓపికగా వింటూ వారికి భరోసా కల్పించారు. కళాశాలలోని రిజిస్టర్లను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ.. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. క్రమశిక్షణ, సిన్సియారిటీతో చదువుతూ తల్లిదండ్రుల నమ్మకాన్ని



నిలబెట్టాలన్నారు. కలలు కనడమే కాదు.. వాటిని సాకారం చేసుకునేందుకు ఇప్పటి నుంచే కష్టపడాలని సూచించారు. కళాశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాలతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించవల్సిందే

### జేఏసీ చైర్మన్ యశ్వంత్, కన్వీనర్ డా. రామారావు

అక్షర కలం :రంగారెడ్డి

తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి ( టీజీ టీజేఏసీ ), ఐ డి ఓ సి కొంగరకలాన్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించడము జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో ఐ డి ఓ సి కొంగరకలాన్ లో సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్దరించాలని ఉద్యోగ నాయకులు మాట్లాడారు. ఈ సందర్బంగా టీ జి ఈ జె ఎ సి రంగారెడ్డి జిల్లా చైర్మన్ యశ్వంత్ మాట్లాడుతూ సిపిఎస్ అనేది ఉద్యోగస్తుల పట్ల శాపంగా మారిందని సిపిఎస్ ను వెంటనే రద్దుచేయాలని. రాష్ట్ర ఉద్యోగ జేఏసీ కార్యాచరణలో భాగంగా 10న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా ఉద్యోగస్తులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ నిరసన కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా టీజీఇ జేఏసీ కన్వీనర్ డాక్టర్ రామారావు మాట్లాడుతూ సిపిఎస్ అనేది చాలా ప్రమాధకరమైనదని ఇప్పుడున్న ప్రభుత్వం అధికారము లోకి వచ్చిన 6 మాసాలలో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడు దాటవేసే ధోరణి కరెక్ట్ కాదని వెంటనే ఓ పి ఎస్ ను పునరుద్దరణ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, నాలుగవ తరగతి ఉద్యోగులు, కార్మికులు మరియు పెన్షనర్లు అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి, తమ సంపూర్ణ మద్దతును తెలియజేసారు.

ఒ పిఎస్ పునరుద్ధరణ కోసం మనమంతా ఐక్యంగా నిలబడి, మన గొంతును బలంగా వినిపిద్దాం అందరు కోరారు.. ఈ కార్యక్రమం లో జిల్లా కో కన్వినర్ శ్రీనేష్ కుమార్ నోరి, కో చైర్మన్లు గోపాల్, ప్రవీణ్, శాంతి శ్రీ, సుధాకర్,రాజేష్, బల్వంత్ రెడ్డి,వైస్ చైర్మన్లు నూతనకంటి వెంకట్, సైదమ్మ, రాకేష్, సెక్రెటరీలు , మాధవ్ , ఆనంద్, మహేష్, ప్రమీల,వెంకటప్ప,పాండు రంగారెడ్డి, కల్పన, జగన్నాథ్ శర్మ,అరుణ,గౌస్, తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# హిమాలయమాల్లో వాటర్ బాంబ్స్ !

**నేపాల్‌లో సంభవించిన భారీ వరదలు మరోసారి హిమాలయ ప్రాంతాల్లోని హిమానీనద సరస్సులపై ఆందోళనలను పెంచాయి. ముఖ్యంగా భారత్ ఎగువన హిమాలయాల్లో హిమానీ నదాల పరిస్థితిపై ఆందోళన కలుగుతోంది. మనదేశంలో అలాంటి ఉపద్రవమే జరిగితే పలు రాష్ట్రాలు కొట్టుకుపోక తప్పదు. హిమానీనదాల కరిగే పక్రియలో ఏర్పడే సరస్సుల్లో భారీ మొత్తంలో నీరు నిల్వ ఉంటుంది. వీటిని నియంత్రించే సహజ మంచు, రాళ్లు లేదా మట్టి అడ్డంకులు బలహీనపడితే ఒక్కసారిగా నీరు బయటకు దూసుకెళ్లే ప్రమాదం ఉంటుంది. భారీ వర్షాలు, హిమానీనదాల కరుగుదల, కొండచరియలు విరిగిపడటం, భూకంపాలు వంటి కారణాలతో సరస్సు అడ్డంకులు తెగిపోతే దిగువ ప్రాంతాలకు ఒక్కసారిగా భారీగా నీరు, బురద, రాళ్లు, మట్టి కొట్టుకురావచ్చు. అందుకే ప్రమాదకర హిమానీనద సరస్సులను నిపుణులు కొన్నిసార్లు 'వాటర్ బాంబ్స్'గా అభివర్ణిస్తారు. నేపాల్‌లో జరిగిన వరదలు హిమాలయ ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలు ఎంత వేగంగా భారీ విపత్తులుగా మారగలవో మరోసారి చూపిస్తున్నాయి.**

ముఖ్యంగా హిమానీనద సరస్సుల సంఖ్య, వాటి నీటి నిల్వ సామర్థ్యం, వాతావరణ మార్పుల ప్రభావం, పర్వత ప్రాంతాల్లో పెరుగుతున్న నిర్మాణాలు వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం. హిమాలయాల్లోని హిమానీనద సరస్సుల ప్రమాదాన్ని నిర్లక్ష్యం చేస్తే, పర్వత ప్రాంతాలతో పాటు దిగువ మైదాన ప్రాంతాల్లోనూ భారీ వరదలు సంభవించే అవకాశం ఉంది. అందుకే ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, ఉపగ్రహ పర్యవేక్షణ, ప్రమాద మ్యాపింగ్, శాస్త్రీయ ఇంజనీరింగ్ చర్యలు అత్యంత కీలకంగా మారుతున్నాయి. నేపాల్–టిబెట్ సరిహద్దులో హిమానీనదం విస్ఫోటనం కారణంగా భోటేకోశి, త్రిశూలి నదుల్లో భారీగా వరదలు సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనతో మధ్య నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం జరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. అడపాదడపా కురుస్తున్న భారీ వర్షాలు, టిబెట్‌లో నదీ మూల ప్రాంతానికి సమీపంలో కొత్తగా తాత్కాలిక సరస్సు ఏర్పడటంతో భోటేకోశి నదిలో నీటిమట్టం మళ్లీ పెరిగినట్లు సమాచారం. దీంతో దిగువ ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తత ప్రకటించారు. నేపాల్‌లో జరిగిన ఈ ఘటనతో ఇప్పుడు భారత హిమాలయ ప్రాంతాల్లో ఉన్న హిమానీనద సరస్సుల భద్రతపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సీనియర్ సలహాదారు ఒకరు తెలిపిన వివరాల ప్రకారం, భారత హిమాలయ ప్రాంతంలోని 11 నదీ పరీవాహక ప్రాంతాల్లో సుమారు 28,000 హిమానీనద సరస్సులు ఉన్నాయి. వాటిలో దాదాపు 7,500 సరస్సులు భారతదేశంలోనే ఉన్నట్లు అంచనా. ఒక్క గంగా నదీ పరీవాహక ప్రాంతంలోనే 4,700కు పైగా హిమానీనద సరస్సులు ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే వీటిలో కొన్ని సరస్సులు అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు 195 నుంచి 200 సరస్సులను అధిక ప్రమాదం ఉన్న సరస్సులుగా గుర్తించినట్లు సమాచారం. నేపాల్‌లోని ఘటనలో సహజ పరిస్థితులతో పాటు మానవ కార్యకలాపాలు కూడా నష్టాన్ని పెంచినట్లు నిపుణులు పేర్కొంటున్నారు. టిబెట్, నేపాల్‌లోని పర్వత ప్రాంతాల్లో పర్యావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపట్టడం, నదుల సహజ ప్రవాహ ప్రాంతాల్లో నివాసాలు ఏర్పడటం వంటి కారణాలు ప్రమాద తీవ్రతను పెంచే అవకాశం ఉంది. అదేవిధంగా, ఇజీస చిజీసనితినిణ ఃూబబిఃప (ఇచా) సకాలంలో పనిచేయకపోతే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు తగినంత సమయం లభించదు. దీంతో ప్రాణ, ఆస్తి నష్టం



మరింత పెరిగే ప్రమాదం ఉంటుంది. భారత హిమాలయ ప్రాంతంలోని ప్రమాదకర హిమానీనద సరస్సులు పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి. హిమాలయ ప్రాంతాల్లోని సరస్సులు పొంగిపొర్లితే ప్రభావం కేవలం పర్వత ప్రాంతాలకే పరిమితం కాకపోవచ్చు. భారీ మొత్తంలో నీరు, మట్టి, రాళ్లు దిగువకు ప్రవహించి నదుల నీటిమట్టాన్ని ఒక్కసారిగా పెంచవచ్చు. ప్రత్యేకంగా నేపాల్ లేదా సిక్కిం ప్రాంతాల్లో భారీ వరదలు సంభవిస్తే కోసి, గండక్, తీస్తా వంటి నదుల ద్వారా నీరు దిగువ మైదాన ప్రాంతాలకు చేరే ప్రమాదం ఉంటుంది. దీంతో ఉత్తర బీహార్‌లోని సుపాల్, సహర్సా, మధుబని, చంపారన్ వంటి ప్రాంతాలు, అలాగే ఉత్తర బెంగాల్‌లోని జల్పైగురి, సిలిగురి, డార్జిలింగ్ టెరాయ్ ప్రాంతాల్లో వరద ముప్పు పెరిగే అవకాశం ఉంది. ప్రమాదకర సరస్సులను పర్యవేక్షించేందుకు అధికారులు పలు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. ధిక ప్రమాదం ఉన్న సరస్సుల చుట్టూ ప్రమాద ప్రాంతాలను గుర్తించి, అక్కడ కొత్త నిర్మాణాలు, నివాసాలను నియంత్రించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సరస్సుల్లోని నీటిని సురక్షితంగా బయటకు పంపేందుకు చెక్‌డ్యామ్‌లు, డ్రైనేజీ వ్యవస్థలు, నీటి మళ్లింపు నిర్మాణాలు వంటి చర్యలను పరిశీలిస్తున్నారు. అధిక ప్రమాదం ఉన్న సరస్సుల్లో ఆటోమేటిక్ ముందస్తు హెచ్చరిక సెన్సార్లను ఏర్పాటు చేసే ప్రణాళికలు ఉన్నాయి. నీటి మట్టం, ఉష్ణోగ్రత, ఇతర మార్పులను నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ప్రమాదాన్ని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది. ఉపగ్రహ పర్యవేక్షణ ద్వారా సరస్సుల పరిమాణం, నీటి మట్టం, పరిసర ప్రాంతాల్లో మార్పులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అధిక ప్రమాదం ఉన్న హిమానీనద సరస్సుల వద్ద రాబోయే రెండేళ్లలో ఆటోమేటిక్ ముందస్తు హెచ్చరిక సెన్సార్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఇలాంటి వ్యవస్థలు పూర్తిస్థాయిలో అందుబాటు లోకి వస్తే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి దిగువ ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయడం, అవసరమైతే ఖాళీ చేయించడం సులభమవుతుంది.

## మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకన్నకు కౌన్సిలర్ల ఘన సన్మానం.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్గ బాధ్యతలు స్వీకరించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఎమ్మెల్యే



క్వార్టర్స్ కి వెళ్లి ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు ఇల్లందు పట్టణ నాయకులు అందరూ ఘనంగా సన్మానించి అభినందనలు శు భాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ మాట్లాడుతూ, తెలంగాణ శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్‌గా కోరం కనకయ్య నియామకం ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన మరింత సమర్థవంతంగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోళ్ల సూర్యం, ఇల్లందు మాజీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు ఎండి జాఫర్, ఎస్.కే. సైదామియా, కొర్లపాటి కిరణ్, గోపగాని రాజు గౌడ్, నీలపు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లా శ్రీనివాస్, పెండ్యాల హరికృష్ణ, పర్రె శ్రీనివాస్, శనిగరపు రమేష్, ఉల్లంగి సతీష్, పందిల వెంకన్న తదితరులు పాల్గొని కనకయ్య ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంచనాల కమిటీ చైర్మన్‌గా కోరం కనకయ్య నియామకం ఆయన ప్రజాసేవకు లభించిన గుర్తింపని పేర్కొంటూ, ఆయన నాయకత్వంలో ఇల్లందు నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో మంత్రి తుమ్మల భేటీ..

**కొత్తగూడెం విమానాశ్రయ కలకు రెక్కలు**

**సెప్టెంబరు 7న క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర సాంకేతిక బృందం**

**నాలుగైదు ప్రత్యామ్నాయ స్థలాలపై లోతైన అధ్యయనం**

**నివేదిక అనుకూలిస్తే తక్షణమే తదుపరి చర్యలు**

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ**

**అక్షర కలం/ ఖమ్మం బ్యూరో :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారం దిశగా మరో కీలక ముందడుగు పడింది. జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా సెప్టెంబరు 7న కేంద్ర సాంకేతిక బృందం తెలంగాణలో పర్యటించనుంది. నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రన్‌వే



నిర్మాణానికి అనుకూలత, భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, భూసేకరణ తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసి కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుపై చర్చించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను, విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాకు కలిగే రవాణా, పారిశ్రామిక, పర్యాటక ప్రయోజనాలను కేంద్ర మంత్రికి వివరించారు.

**గత అడ్డంకులు.. కొత్త ఆశలు..**

గతంలో గుర్తించిన రెండు ప్రాంతాలు సాంకేతిక కారణాలతో అనుకూలంగా లేవని తేలడంతో, రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొత్తగా నాలుగైదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఈ ప్రాంతాల్లో భూసేకరణ సౌలభ్యం, రన్‌వే నిర్మాణానికి అనువైన భూభాగం, వాతావరణ పరిస్థితులు వంటి కీలక అంశాలను నిపుణుల బృందం నిశితంగా అధ్యయనం చేయనుంది.

**ఢిల్లీ వేదికగా కీలక భేటీ..**

ఈ పరిణామాలపై మంగళవారం న్యూఢిల్లీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి సవివరంగా తీసుకెళ్లారు. జిల్లా అభివృద్ధిలో విమానాశ్రయం పోషించే పాత్రను, స్థానికుల రవాణా అవసరాలను మంత్రి తుమ్మల వివరించగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన వెంటనే విమానాశ్రయం ఏర్పాటుకు తదుపరి చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

## నవంబర్ 17న సామూహిక సెలవుకు సన్నద్ధం కావాలి

**సీపీఎస్ రద్దు -- పాత పెన్షన్ పునరుద్ధరణే ఉద్యోగుల ప్రధాన డిమాండ్**

**గద్వాల్ అక్షర కలం ప్రతినిధి**

సెప్టెంబర్ 1, 2004న పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ( సిపిఎస్ )ను అమలు చేయడం ద్వారా రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్ సామాజిక భద్రతను ప్రశ్నార్థకంగా మార్చారని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు,రాష్ట్ర సహాధ్యక్షులు విష్ణు, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస రెడ్డి, జిల్లా కోశాధికారి వన్నవాడ రమేష్



లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ ---
సీపీఎస్ అమలై 22 సంవత్సరాలు పూర్తయిన కూడా ఓపీఎస్ పునరుద్ధరించక పోవడంతో మంగళవారం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు, నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరై, మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే తమ ఆకాంక్షను ఈ నిరసనల ద్వారా ప్రభుత్వానికి బలంగా తెలియజేశారు. అంతేకాకుండా గత ఆగస్టు 23న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణపై తమ ఆకాంక్షను ప్రభుత్వానికి స్పష్టంగా తెలియజేశారని జిల్లా నాయకులు పేర్కొన్నారు.
కాంగ్రెస్ మేనిఫెస్టో హామీని అమలు చేయాలి –రాష్ట్ర సహాధ్యక్షులు విష్ణు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన 'సీపీఎస్ రద్దు -- పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ' హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నవంబర్ 17న సామూహిక సెలవుకు సిద్ధం కావాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించిన నవంబర్ 17వ తేదీని 'మేనిఫెస్టో డే'గా పాటిస్తూ, ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఇప్పటి నుంచే సిద్ధం కావాలని యూనియన్ జిల్లా నాయకత్వం పిలుపునిచ్చింది. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు భాగస్వామి కావాలని వారు కోరారు. నవంబర్ 17న సామూహిక సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి ఉద్యోగుల ఐక్యతను, పాత పెన్షన్‌పై ఉన్న బలమైన ఆకాంక్షను తెలియజేయాలని పిలుపునిచ్చారు.

## రాహుల్‌పై కేసు.. రాజకీయ కక్ష సాధింపే

**రాహుల్‌పై కేసు వెంటనే ఉపసంహరించాలి: మంత్రి జూపల్లి**

అక్షర కలం నాగర్‌కర్నూల్ ప్రతినిధి: కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాజకీయ కక్షతోనే కేసు రాహుల్‌గాంధీపై అక్రమంగా, రాజకీయ కక్షతో కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ అనంతరం ప్రాంగణ శుద్ధీకరణ అవమానకర ఘటనపై ప్రశ్నించినందుకే రాహుల్‌పై కేసు పెట్టడం దుర్మార్గమన్నారు. దళితుల ఆత్మగౌరవం కోసం మాట్లాడితే నేరమా ?దళితుల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం రాహుల్‌గాంధీ మాట్లాడారని మంత్రి తెలిపారు. రాహుల్‌గాంధీ స్వయంగా ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయగా.. ఆయనపైనే అదే చట్టం కింద కేసు పెట్టడం బీజేపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. దళితులపై వివక్షకు వ్యతిరేకంగా మాట్లాడటం నేరమా? రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం కోసం ప్రశ్నించినందుకు కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలను వెంటనే నిలిపివేయాలని, రాహుల్‌గాంధీపై నమోదు చేసిన కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు పట్టవు. ప్రతిపక్షాలపై కేసులా?దేశంలో నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను పరిష్కరించడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని జూపల్లి ఆరోపించారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా.. ప్రశ్నించే ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్ పోస్టులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభం

**హుజురాబాద్, సెప్టెంబర్01 ( అక్షర కలం ):**

హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 16 అంగన్వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం నుండి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభమైందని సిడిపిఓ సుగుణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతితో పాటు వెరిఫికేషన్ సభ్యుల బృందం పారదర్శకంగా ఈ ప్రక్రియ చేపట్టిందని పేర్కొన్నారు. మంగళవారం సైదాపూర్ మండలంలోని గొడిశాల–1, గొడిశాల–2, సైదాపూర్–1, సైదాపూర్–2, శాలపల్లి అంగన్వాడీ కేంద్రాల టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ నిర్వహించామని తెలిపారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కుమ్మరి వాడ, సైదాపూర్ మండలం దుద్దెనపల్లి–1, సర్వాయిపేట అంగన్వాడి అభ్యర్థులకు 2 బుధవారం సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# ధోనీకి చెన్నై సూపర్ కింగ్స్ బంపరాఫర్!




వాటాల విషయంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో మహేంద్ర సింగ్ ధోనీ విభేదాలు తలెత్తాయని ప్రచారం జరిగింది. సీఎస్‌కేలోని 25 శాతం షేర్లను తనకు అమ్మాలని ధోనీ కోరగా.. ఆ టీమ్ యజమాన్యం నిరాకరించిందని వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకు ఈ వార్తలపై ధోనీ గానీ, సీఎస్‌కే మేనేజ్‌మెంట్ కానీ స్పందించలేదు. దాంతో సీఎస్‌కేకు ధోనీ దూరంగా ఉంటాడనే అభిప్రాయం వ్యక్తమైంది. కానీ ధోనీకి చెన్నై సూపర్ కింగ్స్ బంపరాఫర్ ఇచ్చినట్లు తాజాగా ఓ నివేదిక బయటకు వచ్చింది. సీఎస్‌కే హెడ్ కోచ్‌గా లేదా కన్సల్టెంట్‌గా బాధ్యతలు చేపట్టాలని ధోనీకి ఆఫర్ ఇచ్చినట్లు సదరు రిపోర్ట్ పేర్కొంది. అయితే ఆఫర్‌పై ధోనీ ఇంకా నిర్ణయం తీసుకోలేదని, దాంతో సీఎస్‌కే మేనేజ్‌మెంట్ వేచి చూస్తుందని తెలుస్తోంది. ధోనీ నుంచి నిర్ణయం వెలువడిన తర్వాత వచ్చే సీజన్‌కు సంబంధించిన ప్రణాళికలను, వేలంలో అనుసరించాల్సిన వ్యూహాలను సిద్దం చేయాలని సీఎస్‌కే నిర్ణయించినట్లు సమాచారం. ఐపీఎల్ 2026 సీజన్‌లోచెన్నై సూపర్ కింగ్స్ తీవ్రంగా నిరాశపర్చింది. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు మాత్రమే సాధించి పాయింట్స్ టేబుల్‌లో 8వ స్థానంలో నిలిచింది. గాయం కారణంగా ధోనీ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఐపీఎల్ చరిత్రలోనే ధోనీ ఒక సీజన్ మొత్తం ఆడకపోవడం ఇదే తొలిసారి.అంతేకాకుండా హెడ్ కోచ్‌గా 19 ఏళ్లు సేవలందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా జట్టును వీడాడు. 2008లో ఆటగాడిగా జట్టులోకి వచ్చిన ఫ్లెమింగ్.. 2009లో హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతని పర్యవేక్షణలో సీఎస్‌కే ఐదు టైటిళ్లు గెలిచింది. అతను తప్పుకోవడంతో సీఎస్‌కే కొత్త కోచ్‌ను ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సీఎస్‌కే ఆఫర్‌పై ధోనీ తేల్చిన తర్వాతే కొత్త కోచ్ ఎంపిక ప్రక్రియను మొదలు పెట్టాలనుకుంటుంది. ధోనీ ఏ విషయం చెప్పకపోవడం వల్ల సీఎస్‌కే కార్యకలాపాలన్నీ ఆగిపోయినట్లు తెలుస్తోంది. అయితే ఐపీఎల్ 2027 సీజన్‌లో ధోనీ ఆటగాడిగా కొనసాగడనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ధోనీని సీఎస్‌కే అనామక ప్లేయర్‌గా రూ.4 కోట్లకు తీసుకుంది. 2024 నుంచి 2026 వరకు సీఎస్‌కే వరుసగా ప్లే ఆఫ్స్ చేరలేదు. ఈ క్రమంలోనే ధోనీ పర్యవేక్షణలో జట్టును పునర్నిర్మించాలని సీఎస్‌కే యోచిస్తోంది.



# ఒలింపిక్స్ తో పాటు తర్వాతి టీ20 వరల్డ్ కప్ వరకు కెప్టెన్‌గా ఉంటా

## స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్

భారత టీ20 జట్టుకు 2026 వరల్డ్ కప్ ట్రోఫీని అందించిన స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అనూహ్యంగా జట్టుకే దూరం కావడంపై తొలిసారి మనసులో మాట బయట పెట్టాడు. అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉన్నప్పటికీ అతడి స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను సెలెక్టర్లు టీ20 కెప్టెన్‌గా నియమించడం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల నుంచి సూర్యను పూర్తిగా తప్పించారు. ఈ నిర్ణయం తీసుకున్న కొన్ని నెలల తర్వాత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రాతో జరిగిన ఇంటర్వ్యూలో సూర్యకుమార్ తన మనసులోని భావాలను పంచుకున్నాడు. జట్టు జాబితాలో తన పేరు లేకపోవడం చూసినప్పుడు తాను కేవలం నవ్వుకున్నానని చెప్పాడు. రాబోయే ఒలింపిక్స్ తో పాటు తర్వాతి టీ20 వరల్డ్ కప్ వరకు తనే కెప్టెన్‌గా ఉంటానని అనుకున్నట్లు సూర్య వ్యాఖ్యానించాడు. “జట్టు ప్రకటనలో నా పేరు కనిపించనప్పుడు ఒక్కసారిగా నవ్వాను. కెరీర్‌లో ఒత్తిడి వచ్చినప్పుడల్లా నేను రిలాక్స్‌గా ఉంటూ నవ్వుతూనే ముందుకు సాగాను. 2026 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత మరో రెండేళ్ల పాటు జట్టును ముందుకు తీసుకెళ్లగలనని, ఒలింపిక్స్ లో సారథ్యం వహిస్తానని భావించాను. అయితే సెలెక్టర్ల ఆలోచనలు వేరేలా ఉన్నాయి. భవిష్యత్తు కోసం వేరొకరు కెప్టెన్‌గా ఉంటే మంచిదని వారు భావిస్తే ఆ నిర్ణయాన్ని నేను గౌరవిస్తాను. మరొకరి నాయకత్వంలో జట్టు బాగా ఆడితే నాకు ఎలాంటి సమస్యా లేదు” అని సూర్యకుమార్ తెలిపాడు. తన తర్వాత కెప్టెన్ అయిన శ్రేయస్ అయ్యర్‌తో తనకు మంచి అనుబంధం ఉందని, అతడు గొప్ప లీడర్ అని సూర్య కొనియాడాడు. అయితే సెలెక్టర్ల నిర్ణయం తనను తీవ్రంగా నిరాశపరిచిందని తెలిపాడు. “రెండేళ్ల కాలంలో మేం ఒక్క ద్వైపాక్షిక సిరీస్ కూడా ఓడిపోలేదు. ఆసియా కప్, టీ20 వరల్డ్ కప్ టైటిళ్లు గెలిచాం. అంతా సవ్యంగా సాగుతున్న సమయంలో ఇలాంటి ఆకస్మిక మార్పు ఎందుకు జరిగిందో నాకు అర్థం కాలేదు. గెలవగానే ఇది ఎలా సాధ్యం అనే ప్రశ్న నా మనసులో మెదిలింది. దాదాపు నెలన్నర పాటు ఇంట్లోనే కూర్చుండిపోయాను. బంధువులు, స్నేహితులు వచ్చి ఓదార్చినా వారు వెళ్లిన తర్వాత ఒంటరిగా ఉన్నప్పుడు ఆ బాధ తెలిసేది” అని పేర్కొన్నాడు. జట్టు ఎంపిక ప్రకటనకు రెండు మూడు రోజుల ముందే సెలెక్టర్లు తనకు ఫోన్ చేసి ‘ఇక వేరే మార్గంలో ముందుకెళ్లే సమయం వచ్చింది’ అని చెప్పినట్లు సూర్యకుమార్ తెలిపాడు. “వారు అలా చెప్పినప్పుడు నేను ఏమాత్రం కోపగించుకోలేదు. జట్టు మంచి కోసం వారు ఒక నిర్ణయం తీసుకున్నారు. దాన్ని హుందాగా స్వీకరించాను. దేశం కోసం ఆడటానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను. మీరు ఎప్పుడు పిలిచినా బరిలోకి దిగేందుకు నా బ్యాట్ సిద్ధంగా ఉంటుంది” అని సూర్యకుమార్ తెలిపాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA




# నాగార్జున వందో సినిమా

## కింగ్ 100 గ్లింప్స్ విడుదల

అక్కినేని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాగార్జున కెరీర్‌లోని ప్రతిష్టాత్మక 100వ సినిమా సందడి మొదలైంది. ’కింగ్ 100’గా ప్రచారంలో ఉన్న ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టైటిల్‌ని గ్లింప్స్ ద్వారా రివీల్ చేశారు. సినిమా టైటిల్‌ని ’కింగ్ 100’ అని పెట్టడం గమనార్హం. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై అక్కినేని ఫ్యామిలీ నిర్మాణంలో తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. నేడు నాగార్జున పుట్టిన రోజు సందర్భంగా సినిమా ఫస్ట్ గ్లింప్స్ ని రిలీజ్ చేసారు. మనుషుల్లో రెండు రకాలు.. ఒకటి డబ్బున్న వాళ్లు, మరొకటి డబ్బు లేని వాళ్లు అనే పవర్ ఫుల్ డైలాగ్‌తో నాగార్జునని పరిచయం చేశారు. గ్లింప్స్ చూస్తుంటే డబ్బు లేని ఓ పేదవాడు కసిగా ఎదిగి, మోసాలు చేస్తూ బాగా సంపాదించి కింగ్ స్థాయికి ఎలా ఎదిగాడు అనేది చిత్రంలో చాలా ఇంట్రెస్టింగ్‌గా చూపించనున్నట్టు అర్థమవుతుంది. మరోవైపు చిత్రంలో ఫాదర్ ఎమోషన్ కూడా ఉండబోతుంది అని, నాగార్జున ఇందులో ఫ్లాష్ బ్యాక్ లో యంగ్ వర్షన్ లో కూడా కనిపించబోతున్నట్టు అర్థమవుతుంది. చిన్న గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తిని రేపుతోంది. కేవలం కొద్ది సెకన్ల వీడియోతోనే చిత్రంపై భారీ హైప్‌ను క్రియేట్ చేయడంలో మేకర్స్ సక్సెస్ అయ్యారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న అంశం టబు ఎంట్రీ. గతంలో నాగార్జున, టబు కలిసి నటించిన ’నిన్నే పెళ్లాడుతా’, ’ఆవిడా మా ఆవిడే’ వంటి సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఈ హిట్ జోడీ మళ్లీ ఒకే సినిమాలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో టబు పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, కథను మలుపు తిప్పే పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో ఆమె కనిపించనున్నారని సమాచారం. దీంతో నాగ్–టబు కాంబినేషన్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. ’నితమ్ ఒరు వానమ్’ చిత్రంతో దర్శకుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తీక్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలకు, కమర్షియల్ ఎలిమెంట్స్‌కు సమాన ప్రాధాన్యం ఇస్తూ నాగార్జున 100వ సినిమాను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, దర్శకుడు ఈసారి ఫీల్‌గుడ్ కథకు భిన్నంగా మిస్టరీ, యాక్షన్ అంశాలతో కూడిన కథను ఎంచుకున్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీని డిసెంబర్ 24న విడుదల చేయనున్నట్టు గ్లింప్స్ తో తెలియజేశారు.




# ప్యారడైజ్ నుంచి యెష నాగుల కట్టమీద పాట విడుదల

నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ ’ది ప్యారడైజ్’ నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్‌ను అందించారు. ఈ చిత్రం నుంచి రెండో సింగిల్‌గా మోస్ట్ పాపులర్ ఫోక్ సాంగ్ అయిన ’యెష నాగుల కట్ట మీద’ పాటను డిజిటల్ వేదికగా విడుదల చేశారు. తెలంగాణ నేటివిటీని ప్రతిబింబించేలా సాగే ఈ జానపద గీతాన్ని సినిమాలో మరింత మాస్ వైబ్‌తో రీమిక్స్ వెర్షన్‌గా తెరకెక్కించారు. ఇప్పటికే సోషల్ మీడియాలోనూ, ప్రజల నోళ్లలోనూ నానుతున్న ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ అందించిన రాకింగ్ మాస్ బీట్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ’దసరా’ బ్లాక్‌బస్టర్ తర్వాత నానితో పాటు తెరపై ఈ పాటకు రాబోయే మాస్ స్టెప్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చుతున్నాయి. ఈ క్యాచీ సాంగ్‌కు కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, జంగి రెడ్డి మరియు సింగర్ ప్రభ తమ శక్తివంతమైన గాత్రంతో ప్రాణం పోశారు. ఎస్.ఎల్.వి. సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 24, 2026న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.




# మాజీలకు రాజీనామా సవాల్

**--ఎమ్మెల్యే బాలునాయక్**

**--కేసీఆర్ రూ.22 కోట్ల జీతం తీసుకుంటూ ఇంట్లో కూర్చున్నారు**

**--వెయ్యి రోజుల్లో 67,442 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు**

అక్షరకలం దేవరకొండ

"నేను ఎమ్మెల్యేగా ఉన్న ఈ వెయ్యి రోజుల్లో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కళ్లముందే కనిపిస్తోంది. పీఏపల్లి మండలంలో గత 15 ఏళ్ల మీ పాలనలో ఒక్క తారు రోడ్డయినా వేశామని నిరూపిస్తే.. నా పదవికి ఇప్పుడే రాజీనామా చేస్తా" అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌కు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకొండలోని సాయిరమ్య




ఫంక్షన్ హాల్‌లో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ బి.చంద్రశేఖర్‌తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే, లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో కొత్త రేషన్ కార్డుల కోసం పేదలు ఏళ్ల తరబడి నిరీక్షించినా పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 167 డీలర్ల పరిధిలోని 67,442 కుటుంబాలకు ఇవి అందుతున్నాయన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో పేదల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతిపక్ష నేతగా ప్రజల సమస్యలపై పోరాడాల్సిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బాధ్యతను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. "వెయ్యి రోజుల్లో రూ.22 కోట్ల మేర జీతభత్యాలు తీసుకుంటూ ప్రజలకు దూరంగా ఇంట్లో కూర్చున్నారు. కేటీఆర్ హరీశ్‌రావులను గాలికి తిప్పుతున్నారు" అని మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డీఓ, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున, యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

**-- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



అక్షరకలం ఆలేరు

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లో బీజేపీ నాయకులు అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఏఐసీసీ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నేతృత్వంలో ఈ ఆందోళన జరిగింది. ?ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ... ?ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని మండిపడ్డారు. ?దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. ?రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 3న పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేలం..దేవరకొండ ఎక్సైజ్ సీఐ వెల్లడి

అక్షరకలం దేవరకొండ

వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 3న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ దేవరకొండ సీఐ ఎస్. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.
స్థానిక ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో నల్గొండ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సమక్షంలో ఉదయం వేలం పాట ప్రారంభమవుతుంది. వేలంలో పాల్గొనే ఆసక్తి గల అభ్యర్థులు ద్విచక్ర వాహనాలకు రూ.10,000, నాలుగు చక్రాల వాహనాలకు రూ.30,000 సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉంటుంది. సెప్టెంబరు 3న ఉదయం 10 గంటలకు దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్‌లో నగదు డిపాజిట్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలి.వాహనాలు దక్కని వారికి డిపాజిట్ మొత్తాన్ని అదే రోజు తిరిగి ఇచ్చివేస్తారు. వాహనాల జాబితా, నిబంధనలకు సంబంధించి ఇతర వివరాల కోసం దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## వరి రైతులకు అలర్ట్

**-- సెప్టెంబర్ 10 లోగా ఆ వివరాలు నమోదు చేసుకుంటేనే రూ. 500 బోనస్**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం
ప్రస్తుత వానకాలం సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో పాటు ఎంపిక చేసిన ఏడు రకాల సన్న వరి పంటలకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. వినోద్ కుమార్ తెలిపారు. రైతులు ఈ లబ్ధిని పొందడానికి సెప్టెంబర్ 10వ తేదీలోగా తమ వివరాలను నమోదు పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. బోనస్ వర్తించే వరి రకాలు
? ఆర్ ఎన్ ఆర్ - 15048, కేఎన్ఎమ్ - 1638,
? కేఎన్ఎమ్ - 7715, బీపీటీ - 5204,
? హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూ జి ఎల్ - 44
--రైతులు పూర్తి చేయాల్సిన ప్రక్రియ..
లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను డీలర్లు ఇప్పటికే సంబంధిత పోర్టల్‌లో నమోదు చేశారు. అయితే, తమ వివరాలు సరిగ్గా ఎంట్రీ అయ్యాయో లేదో రైతులు ఒకసారి డీలర్ల వద్ద కన్ఫర్మ్ చేసుకోవాలి. ఇతర రైతుల నుంచి స్వంతంగా ఈ విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేసినవారు, నిర్ణీత ఫార్మాట్‌లో ఒక ధ్రువీకరణ పత్రాన్ని పూరించి తమ పరిధిలోని అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ( ఏ ఈ ఓ )కు సమర్పించాలి. దీనిని పరిశీలించి స్థానిక వ్యవసాయ అధికారి ( ఏవో ) ఆమోదిస్తారు. రైతులు ఈ వివరాలను విధి గా సెప్టెంబర్ 10వ తేదీలోగా నమోదు చేయించుకోవాలి. నిర్ణీత గడువు దాటితే ధాన్యం విక్రయించే సమయంలో రూ. 500 బోనస్ పొందే అవకాశం ఉండదని, కావున సన్న వరి సాగు చేసిన రైతులందరూ వెంటనే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరారు.

## కాంగ్రెస్ దాష్టీకాలపై భగ్గుమన్న బీజేపీ శ్రేణులు

అక్షరకలం చౌటుప్పల్

?హైదరాబాద్, నల్లగొండలోని బీజేపీ కార్యాలయాలు, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ శ్రేణుల దాడులను నిరసిస్తూ సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులను విధానపరంగా ఎదుర్కోవాలి తప్ప, ఇళ్లపై దాడులు చేసి మహిళలను గాయపరచడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని బీజేపీ నాయకులు మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కక్షసాధింపు చర్యలు మాని, మునుగోడుతో పాటు నల్లగొండ జిల్లా అభివృద్ధిపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా హెచ్చరిస్తున్నామని, దాడులు పునరావృతమైతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన



దేవేందర్ యాదవ్,బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర నరసింహ గౌడ్,వంగరి రఘు,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు వెంకటేశం,జిల్లా నాయకులు భూసా శీను,గడ్డం స్వామి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు,పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటీ నియామకం



అక్షర కలం, చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్: బీసీ విద్యార్థి సంఘం సంస్థాన్ నారాయణపూర్ మండల నూతన కమిటీని బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు కొల్లూరు నవీన్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడిగా దిలీప్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా కొత్త రాజును నియమించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ హాజరై నూతనంగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వీరమళ్ళ కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ,బీసీ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం,విద్యా రంగంలో వారికి ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీసీ విద్యార్థి సంఘం నిరంతరం పోరాడాలని అన్నారు.విద్యార్థులకు న్యాయం జరిగేలా వారి హక్కుల సాధన కోసం నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు.అదేవిధంగా బీసీ యువజన సంఘం నారాయణపూర్ మండల అధ్యక్షులు రామకృష్ణ కార్యక్రమంలో పాల్గొని నూతనంగా ఎన్నికైన దిలీప్ యాదవ్,కొత్త రాజు,లకు అభినందనలు తెలిపారు.

## సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్

అక్షర కలం, చౌటుప్పల్:



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ఆరెగూడెం గ్రామంలో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మన్మథ కుమార్ హాజరై గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు,వాట్సాప్ మెసేజ్‌లు మరియు అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు.బ్యాంక్ ఖాతా వివరాలు ఏటీఎం,డెబిట్ కార్డు వివరాలు, ఓటిపి, పిన్, సి వి వి,యుపి ఐ పి,వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.అలాగే కేవైసీ అప్‌డేట్,లోన్,ఉద్యోగం,లాటరీ,రివార్డ్,డిజిటల్ అరెస్ట్,ఇన్వెస్ట్‌మెంట్ తదితర పేర్లతో జరిగే ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని,తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని,అలాగే సంబంధిత ఆధారాలను భద్రపరచుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై అక్రమ కేసులను వెంటనే రద్దు చేయాలి!

**--- ఉత్తరాఖండ్ ఎఫ్ఐఆర్‌కు నిరసనగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఆందోళన**

అక్షరకలం,చండూరు

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఉత్తరాఖండ్‌లో అక్రమంగా నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను వెంటనే రద్దు చేయాలని, ఈ ఘటనకు బాధ్యులైన బిజెపి కార్యకర్తలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు



పాల్గొని బిజెపి ప్రభుత్వ కక్షపూరిత రాజకీయాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష నేతల గొంతు నొక్కేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తోందని, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నించే రాహుల్ గాంధీపై అక్రమ కేసులు బనాయించడం వారి భయానికి సంకేతమని విమర్శించారు. వెంటనే ఈ ఎఫ్ ఐ ఆర్ ను ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ శ్రేణులు వీధిపోరాటాలకు సిద్ధంగా ఉన్నాయని నేతలు హెచ్చరించారు.

## ప్రజారోగ్యమే 'ప్రజా పాలన' ధ్యేయం

**--దేవరకొండలో ఆసుపత్రి విస్తరణ, అంబులెన్స్ సేవలు ప్రారంభం**

**--త్వరలోనే స్థానికంగానే వాహన రిజిస్ట్రేషన్లు: ఎమ్మెల్యే బాలు నాయక్**



అక్షరకలం దేవరకొండ

కాంగ్రెస్ ప్రభుత్వ 'ప్రజా పాలన'లో ప్రజల ఆరోగ్య రక్షణ, ప్రభుత్వ సేవలను ప్రతి ఒక్కరికీ చేరువ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని దేవరకొండ శాసనసభ్యుడు నేనావత్ బాలు నాయక్ అన్నారు. ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం దేవరకొండలో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్‌తో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో 5 పడకలతో ఉన్న డయాలసిస్ కేంద్రాన్ని 10 పడకలకు విస్తరించి అందుబాటులోకి తెచ్చారు. కిడ్నీ బాధితులు నల్లగొండ, హైదరాబాద్‌లాంటి దూర ప్రాంతాలకు వెళ్లే శ్రమ తప్పించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. దివ్యాంగులు సర్టిఫికెట్ల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లే ఇబ్బందులు లేకుండా దేవరకొండ ఆసుపత్రిలోనే వారానికి రెండు రోజులు సదరం క్యాంపులు నిర్వహిస్తామని, అత్యవసర వైద్యం కోసం ఆర్టిఏ ఆధ్వర్యంలో కొత్త అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. అలాగే వాహన రిజిస్ట్రేషన్ల కోసం మిర్యాలగూడ వెళ్లే అవసరం లేకుండా త్వరలోనే దేవరకొండలోనే ఆర్టిఏ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని, కొత్త మండలాల్లో ఒకే చోట అన్ని ప్రభుత్వ సేవలు అందేలా 'ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాల సముదాయాల' నిర్మాణం చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, డీఎంహెచ్ఓ, మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నాయిని జమున, వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నల్లగొండ మెడికల్ కాలేజీలో కాంట్రాక్ట్ పోస్టుల భర్తీ

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న డాక్టర్ విభాగంలోని బోధన, బోధనేతర పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జె. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకాలు 31 మార్చి 2027 వరకు తాత్కాలిక ప్రాతిపదికన ఉంటాయని తెలిపారు.
-- ఖాళీల సంఖ్య...
అసోసియేట్ ప్రొఫెసర్11, అసిస్టెంట్ ప్రొఫెసర్26,
ట్యూటర్11, సివిల్ అసిస్టెంట్ సర్జన్ ( సి ఏ ఎస్ )09
మొత్తం ఖాళీలు 57. దరఖాస్తుల స్వీకరణ ఈనెల 5 (ఉదయం 11:00 గంటల నుండి పదవ తేదీ వరకు ?దరఖాస్తు చివరి తేదీ: 10 సెప్టెంబర్ 2026 ప్రిన్సిపాల్ కార్యాలయం, ప్రభుత్వ వైద్య కళాశాల, సాగర్ రోడ్, ఎస్ ఎల్ బి సి నల్లగొండ లో దరఖాస్తుల సమర్పించాలని తెలిపారు. నోటిఫికేషన్ షెడ్యూల్ 1 సెప్టెంబర్ 2026 నుండి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలు, నిబంధనలు, దరఖాస్తు నమూనా కోసం కళాశాల అధికారిక వెబ్‌సైట్ ఞఞఞ.స్త్రఎఎఝశ్రీస్త్రశీఅఝ.ఱఅ ను సందర్శించి నిర్దేశిత సమయంలోగా దరఖాస్తులు సమర్పించాలని ప్రిన్సిపల్ సూచించారు.

## ఉపాధి కూలీలకు 125 రోజుల పనిదినాలు కల్పించాలి...

**-- సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న**

తుంగతుర్తి సెప్టెంబర్ 1 (అక్షర కలం)

వి.బి.జి. రాంజీ పథకం ద్వారా ఉపాధి కూలీలకు 125 రోజుల పనిదినాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని గ్రామ సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న అధికారులను కోరారు.మండల కేంద్రంలోని గొట్టిపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం వి.బి.జి. రాంజీ పథకంపై తొలి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా




సర్పంచ్ మాట్లాడుతూ... ఉపాధి కూలీలకు నిరంతరం పని కల్పించేందుకు అవసరమైన పనులను అధికారులు ముందుగానే గుర్తించాలని సూచించారు. ఈ ఏడాది నుంచి ఉపాధి కూలీలు ప్రభుత్వం కల్పిస్తున్న 125 రోజుల పనిదినాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కరుణ, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విఫల పాలనపై బిఆర్ఎస్ నిరసనలు --కంచర్ల భూపాల్ రెడ్డి

## --ఏడు రోజుల నిరసన ప్రణాళికను వెల్లడించిన మాజీ ఎమ్మెల్యే

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**




నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ?ఈ సందర్భంగా ఏడు రోజుల నిరసన ప్రణాళికను ఆయన వెల్లడించారు. ?సెప్టెంబర్ 2న గడియారం సెంటర్లో మానవహారం, 420 ఫీట్ల ఫ్లెక్సీ ప్రదర్శన మరియు బాకీ కార్డుల పంపిణీ. సెప్టెంబర్ 3న మండల కేంద్రాల్లో రైతు సదస్సులు, అనంతరం మిర్యాలగూడలో జరిగే కేటీఆర్ రైతు సదస్సుకు హాజరు. ?సెప్టెంబర్ 4న ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద విద్యార్థులు, మహిళలు, దివ్యాంగులతో కలిసి వంటా-వార్పు. సెప్టెంబర్ 5న ఎన్జీ కళాశాల నుండి గడియారం సెంటర్ వరకు ఫీజు రీయింబర్స్మెంట్, జాబ్ క్యాలెండర్ సాధనకై యువత, విద్యార్థుల ర్యాలీ. ?సెప్టెంబర్ 6: ఎన్జీ కాలేజీ నుండి నల్లగొండ నగర వీధుల్లో ఆటోలతో భారీ ర్యాలీ. ?సెప్టెంబర్ 7న నల్గొండ, తిప్పర్తి, కనగల్, మాడుగులపల్లి మండలాల్లో 'ప్రజావాణి'లో వినతిపత్రాల సమర్పణ. ?సెప్టెంబర్ 8న మర్రిగూడ బైపాస్ రోడ్లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి 420 హామీల వినతిపత్రం అందజేత ఉంటుందని తెలిపారు. అనంతరం ?నల్గొండ జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ వైఫల్యాలను, అబద్ధపు ప్రచారాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షుడు కటికం సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ నిరసనలు కేవలం రాజకీయం కోసం కాదని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకేనని స్పష్టం చేశారు. ?ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, బక్క పిచ్చయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీలు కరీంపాషా, నారబోయిన భిక్షం, మాజీ జడ్పీటీసీ తుమ్మల లింగస్వామి, నగర పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకటరెడ్డి, అయితగొని యాదయ్య, పల్ రెడ్డి రవీందర్ రెడ్డిలతో పాటు పలువురు కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

## సెప్టెంబర్ 2న తుంగతుర్తిలో నియోజకవర్గస్థాయి నిరసన ధర్నా



**తుంగతుర్తి సెప్టెంబర్ 1 ( అక్షర కలం)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి అన్ని వర్గాలను మోసం చేసిందని బీఆర్ఎస్ తుంగతుర్తి మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ సెప్టెంబర్ 2న తుంగతుర్తిలో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి నిరసన ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. తుంగతుర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సీతయ్య మాట్లాడుతూ.. అధికారం కోసం అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబీమా వంటి పథకాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై మహిళలు, రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నిర్వహిస్తున్న ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, గుజ్జ దీపిక యుగంధర్‌రావు హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకుడు గుండగాని రాములు గౌడ్, సర్పంచ్‌లు మేడదుల రమేష్, మాతంగి వెంకటమ్మ, కరుణాకర్, శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు గుడిపాటి వీరయ్య, గోపగాని రమేష్, మల్లెపాక రాములు, మాజీ సర్పంచ్ విరోజీనాయక్, పూర్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దాడికి ప్రతిదాడి తప్పదు

## రెచ్చగొడితే నల్గొండలో తిరగనివ్వం

## మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంపై దాడిపై భగ్గుమన్న కాంగ్రెస్

## బీజేపీ నేతలకు తీవ్ర హెచ్చరికలు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంపై సోమవారం భాజపా శ్రేణులు జరిపిన దాడితో నల్గొండ రాజకీయం ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తతంగా మారింది. ఈ ఘటనను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహంతో రగిలిపోయాయి. మంత్రి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అత్యవసర విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు బిజెపి శ్రేణుల వైఖరిపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ..

ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలపడం ఎవరి హక్కు అయినా కాదనలేం. కానీ బిజెపి జిల్లా అధ్యక్షుడు సంస్కారం మరిచి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారు. బిజెపిలో ఉన్నత విలువలున్న నేతలెందరో ఉన్నారు. ఇలాంటి బాధ్యతారాహిత్య ప్రవర్తన వల్ల ఆ పార్టీకి దక్కేది శూన్యం. సొంత తమ్ముడిని కార్పొరేటర్‌గా కూడా గెలిపించుకోలేని వ్యక్తులు, సోషల్ మీడియా పబ్లిసిటీ కోసమే ఈ పిచ్చి చర్యలకు దిగుతున్నారు. నల్గొండలో బిజెపి, బీఆర్ఎస్ ఒకటై నాటకాలాడుతున్నాయి. మంత్రి ఇంటిపై మరోసారి దాడికి తెగిస్తే గట్టిగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దాడికి ప్రతిదాడి ఎప్పుడైనా సిద్ధమే. మంత్రి నివాసంపై దాడి చేసి, బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి ఆఫీసు గోడల వెనుక దాక్కుంటున్నారు. ధైర్యముంటే ఆయన బయటకు రావాలి. పత్రికల్లో, సోషల్ మీడియాలో నిలవడానికి తమ తల్లిపై దాడి జరిగిందంటూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. మా సహనాన్ని చేతగానితనంగా భావించి ఉద్దేశపూర్వకంగా రెచ్చగొడితే తిరుగుబాటు ఎలా ఉంటుందో చూపిస్తామని అన్నారు. మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరామర్శల పేరుతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రారావు నల్గొండకు వస్తే, పట్టణ సరిహద్దుల నుంచే అడ్డుకుని తరిమి కొడతాం. ప్రశాంతంగా ఉన్న నల్గొండ జిల్లాను స్వార్థ రాజకీయ లబ్ధి కోసం భాజపా నాయకులు తగలబెట్టాలని చూస్తున్నారు. కాంగ్రెస్ నాయకులను రెచ్చగొడితే బిజెపి నేతలను నల్గొండలో ఎక్కడా తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కార్పొరేటర్లు బొజ్జ శంకర్, అల్లి సుభాష్ యాదవ్, సమద్, ఇబ్రహీం, ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజుతో పాటు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# చావు కార్యక్రమానికి వెళ్లి తిరిగిరాని లోకాలకు..

## -రోడ్డుప్రమాదంలో మహిళ మృతి

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**



బంధువుల చావు కార్యక్రమానికి హాజరైక స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మృత్యువు ఆమెని తిరిగిరాని లోకానికి తీసుకెళ్లింది. సంగారెడ్డి జిల్లా జోగిపేట ఎస్ఐ గిరి శ్రీకాంత్ తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అందోల్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మల్లమ్మ (35) మంగళవారం పెద్ద శంకరంపేట మండలం ముసాపేట గ్రామంలో జరిగిన బంధువు చావు కార్యక్రమానికి హాజరైంది. చావు కార్యక్రమాన్ని ముగించుకుని తన మర్ది తడ్డానపల్లి బీరప్పతో కలిసి స్ప్లెండర్ బైక్‌పై స్వగ్రామానికి తిరిగి వస్తుండగా ఈరోజు ఫిర్యాదుదారు , పోతిరెడ్డిపల్లి గ్రామం, శంకరంపేట (ఏ) మండలం, ముసాపేట్ గ్రామంలో జరిగిన చావు కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా అఘుదోల్ మండలం సంగుపేట్ సమీపంలో వారు యూ-టర్న్ తీసుకుంటుండగా వెనుక నుండి పల్సర్ బైక్‌పై వచ్చిన ఎం.డి. ఆవేజ్ వారి బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మల్లమ్మకు తీవ్ర గాయాలు కాగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు..

# రైతులకు న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్**

**తిరుమలగిరి సాగర్ :అక్షర కలం**



నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి సాగర్ మండల పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టిఆర్ఎస్ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్ట నెల్లికల్ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుంది మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మిర్యాలగూడ ఆర్డీఓ రమణారెడ్డి తో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఈ సందర్భంగా నెల్లికల్ ప్రాంత ప్రజలకు భూములు కోల్పోయిన ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు జీవో ప్రకారం ప్రతి ఒక్క రైతుకు ఎంత భూమి కోల్పోతున్నారో వారిని గుర్తించి గుంటకు గతంలో ఎంత డబ్బులు చెల్లిస్తున్నారో అదేవిధంగా మిగతా భూములు కోల్పోయిన ప్రతి రైతుకు అదేవిధంగా డబ్బులు చెల్లించాలని లేనిపక్షంలో బి ఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు ప్రాజెక్టు దగ్గర చేస్తామని హెచ్చరించారు భూములు కోల్పోయిన రైతులకు 12 కోట్లు నిధులు విడుదల కావడంతో అందులో కేవలం అరాకొర మాత్రమే మూడు కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నారని మిగతా తొమ్మిది కోట్ల రూపాయలు ఏమై పోతున్నాయో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని ఆ నిగూడ రహస్యమేందో తెల్పాలని విమర్శించారు రైతులెవరు అధైర్య పడకుండా అందరికీ న్యాయం జరిగేలా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మీరు భూములు కోల్పోయిన రైతులు ప్రభుత్వం నుండి వచ్చే తక్కువ చెక్కుల రూపంలో ఇస్తున్న డబ్బులను ఎవరు తీసుకోవద్దని అన్నారు ఒక గుంటకు సుమారు 58,932రూపాయల ఆర్థిక సాయం అందిస్తేనే చెక్కులు తీసుకోవాలని అన్నారు లేనిపక్షంలో రైతులకు అన్యాయం చేస్తే పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఉద్యమిస్తామని చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిడిగం నాగయ్యముదిరాజ్ కూరాకుల వెంకటేశ్వర్లు యల్లాపురం సర్పంచ్ రావులపాటి రాజు మండలరైతు నాయకుడు పగడాల పెద్దిరాజు వీరబోయిన మల్లికార్జున్ శాగం కోటిరెడ్డి జటావత్ బిచ్చు నాయక్ వడ్డె సతీష్ రెడ్డి బిచ్చు నాయక్ రమావత్ హన్మ నాయక్ బుయ్య సైదయ్య డాక్టర్ వెంకటేశ్వర్లు సాయి రెడ్యానాయక్ సైదా చారీ రావులపాటి యల్లయ్య మరియు వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు రైతునాయకులు రైతులు పాల్గొన్నారు

# శాంతియుత నిరసనలపై భౌతిక దాడులు సిగ్గుచేటు

## --- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి

**అక్షరకలం నల్గొండ**

హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడికి నిరసనగా నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన తెలిపిన బీజేపీ నాయకులపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి తెగబడటాన్ని బీజేపీ తీవ్రంగా ఖండించింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపైకి వెళ్లి ఆయనతో పాటు ఆయన తల్లి శ్రీదేవిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం దారుణమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి ఆరోపించారు. ?మంగళవారం నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన మంత్రి స్థానంలో ఉండి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇలాంటి భౌతిక దాడులను ప్రోత్సహించడం సిగ్గుచేటని విమర్శించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే పాతబస్తీకి చెందిన కార్పొరేటర్లు, వారి అనుచరులను రప్పించి ఈ విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి కోమటిరెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నల్గొండ పోలీసులు మంత్రికి అనుకూలంగా, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ?ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, మంత్రి ఆదేశాల మేరకే కాంగ్రెస్ శ్రేణులు తమ నివాసంపై దాడి చేసి, తమ కుటుంబాన్ని అంతం చేస్తామని బెదిరించారని



వాపోయారు. ఈ దాడి కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన తన తల్లికి గుండెపోటు వచ్చిందని, ఆమె ఆరోగ్యానికి ఏమైనా హాని జరిగితే మంత్రి కోమటిరెడ్డే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని కాంగ్రెస్ పాలనపై నిరసన వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో గణేష్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**హైదరాబాద్,సెప్టెంబర్01**

మహానగరంలో గణేష్ ఉత్సవాలు--2026ను అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను చేపట్టింది. ఈ మేరకు డాక్టర్ ఎంసీఆర్‌హెచ్ఆర్డీ సంస్థలో మంగళవారం ఉన్నత స్థాయి సమన్వయ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, శాసనసభ్యులు దానం నాగేందర్, నవీన్ యాదవ్, డీజీపీ సీవీ ఆనంద్, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు నగరంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నిరంతర పారిశుధ్య నిర్వహణ, నిమజ్జన ఘాట్ల వద్ద క్రేన్లు, లైటింగ్, రోడ్ల మరమ్మతులు, బారికేడింగ్ వంటి కీలక ఏర్పాట్లపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. గణేష్ మండపాల నిర్వహణకు అవసరమైన అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా సులభతరం చేయాలని, భక్తులకు, మండప నిర్వాహకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉత్సవాల సందర్భంగా నగరవ్యాప్తంగా అదనపు ఆర్టీసీ బస్సులు నడపడంతో పాటు తాగునీరు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని సూచించారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి గతేడాది కంటే మరింత సమర్థవంతంగా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# జై గౌడ్ ఉద్యమం గ్రామ కమిటీ ఏర్పాటు

గౌడ కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తా

జై గౌడ్ గ్రామ అధ్యక్షుడు దుంబాల ప్రభాకర్ గౌడ్



**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 01:**

సిద్దిపేట నియోజకవర్గం నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో గౌడ సంఘం సభ్యుల సమక్షంలో జై గౌడ్ ఉద్యమం ఆధ్వర్యంలో విలేజ్ కమిటీని ఏర్పాటు చేశారు. జై గౌడ్ ఉద్యమం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంధపు హరి గౌడ్, ముస్మిర్ పరుశురాం గౌడ్ సమక్షంలో నూతన కమిటీని ప్రకటించారు.నూతన కమిటీగా జై గౌడ్ ఉద్యమం పాలమాకుల గ్రామ అధ్యక్షుడిగా దుంబాల ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా రంగు రమేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడిగా యాదండ్ల శివ గౌడ్, యూత్ ఉపాధ్యక్షుడిగా యాదండ్ల చిన్న బాల నర్సింలు గౌడ్లను నియమించారు. ఈ సందర్భంగా జై గౌడ్ ఉద్యమం నాయకులు మాట్లాడుతూ గౌడ పెద్దలను గౌరవిస్తూనే యువతకు ప్రాధాన్యత కల్పించడం ద్వారా గౌడ సమాజ అభివృద్ధి, ఐక్యత, రాజకీయ అవకాశాలను మరింత బలోపేతం చేయవచ్చని అన్నారు. గౌడుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ, సమాజానికి చెందిన ఎక్కువ మందిని చట్టసభల్లోకి తీసుకువెళ్లే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణ గౌడ్, మహారాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు సిల్వర్ నారాయణ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గన్నేబోయిన చంద్రం గౌడ్తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కలిసి ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.అన్ని జిల్లాల్లో జిల్లా అధ్యక్షులు, యువత అధ్యక్షుల కమిటీల్లో అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టి, ఉద్యమం కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడంతో పాటు కొత్తవారికి అవకాశాలు కల్పించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు నాయకులు తెలిపారు.అదేవిధంగా గౌడ పెద్దలు, యువత, మహిళలు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రచార కమిటీతో పాటు వివిధ విభాగాలకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గౌడ సమాజ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలనిపిలుపునిచ్చారు.పాలమాకుల గ్రామంలో కమిటీ ఏర్పాటుకు సహకరించిన గౌడ సంఘం సభ్యులందరికీ జై గౌడ్ ఉద్యమం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఐఆర్ నోటీసు, విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలి.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....



**మెదక్, సెప్టెంబర్ 01(అక్షర కలం)**

మంగళవారం పిల్లి కొట్టాల్లో 12 వార్డులో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ నోటీసుల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ నోటీసు , విచారణ ప్రక్రియ లో భాగంగా ఆధారాలు పూర్తి స్థాయిలో తీసుకొని యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పిల్లికొట్టిల్ లో 124 నోటీసులకు 91 నోటీస్ లకు విచారణ పూర్తి చేసినట్లు వివరించారు. ఏలాంటి తప్పు ఒప్పులకు తావు లేకుండా పారదర్శకంగా ఎస్ ఐ ఆర్ నోటీసుల విచారణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ టైలరింగ్ ఉచిత శిక్షణ కార్యక్రమం

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 01:**




యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (=ాజు×), సిద్దిపేట ఆధ్వర్యంలో 31 రోజుల పాటు నిర్వహించనున్న ఉమెన్స్ టైలరింగ్ ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీడీ డి ఆర్ డి ఏ సి హ్.రమేశ్ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువత, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. ఉద్యోగాల కోసం ఎదురు చూడటంతో పాటు, తమకు ఉన్న నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు.ప్రభుత్వం, బ్యాంకులు మరియు శిక్షణ సంస్థలు అందిస్తున్న వివిధ పథకాలు, రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని శిక్షణ అనంతరం చిన్న తరహా వ్యాపారాలు ప్రారంభించాలని వారు సూచించారు. ముఖ్యంగా మహిళలు శిక్షణ పొందిన నైపుణ్యాలను ఇంటి నుంచే వినియోగించుకొని ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా శిక్షణార్థులకు నైపుణ్యాభివృద్ధితో పాటు వ్యాపార నిర్వహణ, మార్కెటింగ్, బ్యాంకింగ్, ఆర్థిక నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# వనమహోత్సవం, జలసిరి, ఇందిరమ్మ ఇళ్లు, పలు అంశాలపైన సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 01:1**




మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వనమహోత్సవం, జలసిరి, ఇందిరమ్మ ఇళ్లు, పలు అంశాలపైన సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం భాగంగా ప్లాంటేషన్ 83 శాతం పూర్తయిందని జిల్లా టార్గెట్ 17లక్షల 60 వేలకు గాను 14 లక్షల 63 వేలు ప్లాంటేషన్ చేశారని 100 శాతం ప్లాంటేషన్ పూర్తి చెయ్యాలని, పెట్టిన ప్రతి మొక్కకి జియో టాగింగ్ ప్రక్రియ కూడా పూర్తి చెయ్యాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. జలసిరి లో భాగంగా వర్షానికి పడిన ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టడం కోసం ప్రభుత్వం ఈ జలసిరి కార్యక్రమం చేపట్టిందని ఆయా మండలాల్లోని ఆశించిన స్థాయిలో పనుల్లో పురోగతి లేనందున అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, అలసత్వం ప్రదర్శిస్తున్న ప్రతి ఒక్కరిపైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఫాంపాండ్ కోసం రైతులను గుర్తించి వెంటనే పనులు మొదలు పెట్టాలని, బోర్ వెల్ రీచార్జ్ స్టక్చర్ కోసం గ్రామంలో ఎన్ని ఇలాంటి బోర్లు ఉన్నాయి లెక్కించి ఆయా రైతులతో మాట్లాడి బోర్ వెల్ రీచార్జ్ స్టక్చర్ వలన బోర్లలో నీటి శాతం పెరుగుతుందని తెలపాలి. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్టక్చర్, ఇంకుడుగుంతలు, సామూహిక ఇంకుడు గుంతలు, ముందుగా మండలంలోని ప్రభుత్వ భవనాలు అయిన గ్రామపంచాయతీ భవనాలు, స్కూల్స్, తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ భవనాలలు, ఎంపిక చేసుకుని ఎస్టిమేట్ వేసి రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్టక్చర్ తప్పనిసరిగా ఏర్పాటు చెయ్యాలని ఏపిఓ లను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మొదటి విడతలో మంజూరు అయిన వాటిలో రూఫ్ లెవెల్ మరియు చిన్న చిన్న పనులు ఉన్న నిర్మాణాలను పూర్తి స్థాయిలో ఈ నెల 15 వరకు గృహ ప్రవేశాలు చేసేలా పని చెయ్యాలని, మార్కౌట్, గ్రౌండింగ్ కానీ వాటిని వెంటనే మొదలు పెట్టాలని, నిర్మాణంలో ఆలస్యం అవుతున్న వారితో స్థానిక ప్రజాప్రతిందులతో కలిసి చర్చించి నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. రెండవ విడతలో మంజూరు చేయబడిన లబ్దిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో గెజిటెడ్ ఆఫీసర్ వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చెయ్యాలని ఆదేశించారు. విబిజి రామ్ జీ లో చేపడుతున్న మండలాల వారిగా గ్రామాల్లో మంజూరు అయిన అంగన్వాడి, గ్రామపంచాయతీ భవనాలు, ఎస్ఎచ్ జీ భవనాలు పనులు మొదలు పెట్టని వాటిని గ్రామాల్లో గ్రామ సర్పంచ్ పాలకవర్గం తో సమావేశాలు నిర్వహించి భవనాలను మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవనాల నిర్మాణంలో ఉన్నవి భవనాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేయూత పెన్షన్లు డెత్ మార్కింగ్ వెరిఫై ప్రక్రియ పూర్తి చేసి క్లోజ్ చెయ్యాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ మరియు ఇంచార్జ్ డిఆర్డిఓ రమేష్, డిపిఓ రవీందర్, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ, హౌసింగ్ పిడి భగవంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ కె. హైమావతి సమావేశం

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 01:**




భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో స్ ఐ ర్ –2026లో భాగంగా జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ కె. హైమావతి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 4 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1,175 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఓటరు జాబితా ప్రకారం 4,28,861 మంది పురుషులు, 4,45,273 మంది మహిళలు, 47 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 8,74,181 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు.ఎలక్టోరల్ రోల్లో అసాధారణంగా ఉన్న 1,99,179 మంది ఓటర్లు, మ్యాపింగ్ లేని 27,254 మంది ఓటర్లను గుర్తించినట్లు తెలిపారు. 2,26,433 మందికి నోటీసులు జనరేట్ చేసి, ఇప్పటివరకు 1,11,223 మందికి నోటీసులు అందజేసినట్లు తెలిపారు. ఓటర్లు తమ అభ్యంతరాలు, వినతులు, వివరణలు సమర్పించేందుకు అవకాశం కల్పిస్తూ, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 31, 2026 నాటికి 4,778 మంది ఓటర్లపై విచారణ నిర్వహించినట్లు తెలిపారు.నో–మ్యాపింగ్ నోటీసులు అందుకున్న ఓటర్లు తమ వివరాలను ధృవీకరించేందుకు ఎన్నికల సంఘం సూచించిన పత్రాలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులకు జారీ చేసిన గుర్తింపు కార్డు, పింఛన్ చెల్లింపు ఉత్తర్వు, 1 జూన్ 1987కు ముందు భారతదేశంలో జారీ చేసిన నిర్దేశిత ధ్రువీకరణ పత్రం, జనన ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్, విద్యార్హత ధ్రువీకరణ పత్రం, శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం, అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, జాతీయ పౌర పట్టిక, కుటుంబ సభ్యుల వివరాలకు సంబంధించిన పత్రాలు, ప్రభుత్వం జారీ చేసిన భూమి/ఇంటి కేటాయింపు ధ్రువీకరణ పత్రం తదితర 12 రకాల పత్రాలు ఉన్నాయని తెలిపారు.స్ ఐ ర్ లో భాగంగా అభ్యంతరాలు, వినతులు స్వీకరించేందుకు ఈ నెల 5, 6 తేదీల్లో, తిరిగి 12, 13 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ప్రచార దినోత్సవాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏఈఆర్ఓల వద్ద నిర్వహించే కార్యక్రమాలకు హాజరుకాని ఓటర్ల కోసం మరోసారి ఈఆర్ఓల ద్వారా స్ ఐ ర్ మ్యాపింగ్ నిర్వహించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు. అలాగే ఓటరు జాబితాలో పాత ఫోటోలు కనిపిస్తున్నాయని, వాటి స్థానంలో కొత్త ఫోటోలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి తెలియజేయాలని వారు కలెక్టర్ను కోరారు. ఈ సమావేశంలో ఎలక్షన్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, బీజేపీ ప్రతినిధులు బైరి శంకర్, పి. రాజు, వెంకట్ రెడ్డి, జ్యోతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రతినిధి మోహన్ లాల్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు అంజయ్య, బాబు, శివకుమార్, ఏఐఎంఐఎం ప్రతినిధి మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల్లో చేసిన ఒక్క పని చెప్పు రేవంత్ కెసిఆర్ చేసిన వెయ్యి పనులు చెపుతాము

బి అర్ ఎస్ రాష్ట్ర పార్టీ కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 01:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్బం ఏదైనా సమావేశం ఏదైనా కెసిఆర్ ను తిట్టడమే లక్ష్యంగా పెట్టీకున్నాడు అని రాష్ట్ర ప్రజలకు వెయ్యి రోజుల్లో చేసింది ఎం లేదని రాష్ట్ర పార్టీ కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు లు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో వారు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో పార్టీ లో తన ఉనికి ని కాపాడుకునే ప్రయత్నం లో భాగంగా కెసిఆర్, హరీష్ రావు,కేటీర్ లను తిట్టడం తప్ప ఎం లేదన్నారు.కెసిఆర్ ను అనే మాటలు సరికావని వారన్నారు. తన పదవికి ప్రమాదం ఉందని తెల్సి సహనాన్ని కోల్పోయి తెలంగాణ సాధించిన నేత కెసిఆర్ పై అలాంటి మాటలు మాట్లాడటం ప్రజలు అసహించుకుంటన్నారని చెప్పారు.. తన సోదరునికి ఇజ్రాయిల్ నుండి గన్ మెన్ తెప్పించి వేపెన్స్ ఇస్తారు. తెలంగాణ సాధించిన కెసిఆర్ పై ఇలా మాట్లాడం ఏంటని వారు ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో ఓటమీ భయం



పట్టుకుంది అందుకే ఇలా మాట్లాడుతున్నారన్నారు. వెయ్యి రోజుల్లో చేసిన ఒక్క పని చెప్పు రేవంత్ అని, కెసిఆర్ చేసిన వెయ్యి పనులు చెపుతామని వారు హెచ్చరించారు.మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు, రైతు బందు, కలెక్టర్ కార్యాలయాలు 33 జిల్లాలు, జిల్లాకో మెడికల్ కళాశాలు ఎవరు ఏర్పాటు చేశారు.ఇలా మేము కెసిఆర్ చేసిన వెయ్యి పనులు చెపుతాము.రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల్లో సంపూర్ణంగా చేసిన ఒక్క పని చెప్పు కెసిఆర్ తెలంగాణ సాకారం చేయడం తెచ్చిన తెలంగాణ ను దేశానికి ఆదర్శం గా నిలిపాడని కానీ రేవంత్ రెడ్డి తన స్థాయి మాటలు మాట్లాడక దేశం లో తెలంగాణ పేరు లేకుండా చేసాడన్నారు.ప్రతిపక్షాలను తిట్టడం డైవర్షన్ పాలిటిక్స్ చేయడమే ప్రతిపక్షాల ను తిట్టే ప్రసంగాలు తప్ప ప్రజలకు వాగ్దానాలు మాత్రం లేవన్నారు.వచ్చేది బి అర్ ఎస్ పార్టీ నే కెసిఆర్ సిఎం అయ్యేది ఖాయమన్నారు.రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశాల మేరకు సిద్దిపేట నియోజకవర్గం లో వారం రోజుల పాటు బి అర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వెయ్యి రోజుల వైపల్యాల పై నిరసన కార్యక్రమాలు చెపుడుతున్నట్లు చెప్పారు.కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన పై ఆరు గ్యారంటీ లు అమలు చేయక పోవడం పై నిరసన గా మన పార్టీ కార్యక్రమాలు చేయబోతున్నట్లు చెప్పారు. రేపు 2వ తేదీ రోజున ఉదయం 9 గంటలకు ప్రతి గ్రామం లో, వార్డ్ ల్లో బాకీ కార్డు ల పంపిణీ చేయాలి.11గంటలకు పాత బస్టాండ్ వద్ద ఆరు గ్యారంటీ ల కాంగ్రెస్ ప్రభుత్వం 420మోసాలు 1000 రోజుల విఫల పాలన పై 100 ఫీట్స్ ఫెక్సీ ప్రదర్శన ఉంటుందన్నారు.3వ తేదీన ఉదయం 9 గంటలకు సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద 22ూా నిషేధిత భూముల విషయం పై కార్యక్రమం. ఇందులో అందరు పాల్గొనాలి..4వ తేదీన మహిళలకు ఏగొట్టిన 2500, పెంచుతామన్న పెన్షన్ లు, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రద్దు చేసే విషయం లో సిద్దిపేట వెంకటేశ్వర దేవాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టమని చెప్పారు.5వ తేదీన జాబ్ క్యాలెండర్, నిరుద్యోగులకు చేసిన మోసాల పై నిరుద్యోగ యువత విద్యార్థి పాత బస్టాండ్ వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని, 6 వ తేదీ పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ రైతు లకు మోసం చేయడం, సాగు నీటి విధ్వంసం పై రైతు లతో ధర్నా కార్యక్రమం, అదే విధంగా సిద్దిపేట పట్టణం లో ఆటో కార్మికుల భారీ ఆటో ర్యాలీ..7 వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో ప్రజావాణి కార్యక్రమం ఈ కార్యక్రమాల అన్నింటిలో పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయగలరని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు మోహన్ లాల్, కుంబాల ఎల్లారెడ్డి, కాముని శ్రీనివాస్, ఎడ్ల సోమిరెడ్డి, లింగం గౌడ్, కోల రమేష్, కొనయ్య గారి ఎల్లయ్య, రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, అరవింద్ రెడ్డి, రెడ్డి ప్రభాకర్ రెడ్డి, కంతుల రమేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పంటల నమోదు పక్కాగా చేపట్టాలి.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్, సెప్టెంబర్ 01( అక్షర కలం)**

జిల్లాలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేయాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.మంగళవారం టేక్మాల్ మండలంలోని ఎల్లుపేట్ గ్రామంలో జరుగుతున్న పంటల నమోదును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నమోదు చేయాలని, ప్రతి రైతు సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం, సాగు విధానం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పంటల నమోదును పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే మెదక్ జిల్లాలో 6.9 శాతం పంట నమోదు పూర్తయినట్లు వివరించారు.పంటల నమోదు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

పంటల నమోదు ఆధారంగానే రైతులకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, పంటల కొనుగోలు, తదితర ప్రయోజనాలు అందే అవకాశం ఉన్నందున నమోదు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని పేర్కొన్నారు.

రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంటల వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేసి, పంటల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు.

క్షేత్రస్థాయిలో పంటల నమోదును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నమోదైన వివరాలు వాస్తవ సాగుకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశాన్ని నిర్ధారించాలని సూచించారు. పంటల నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 30 వరకు నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, సమగ్ర వివరాలను సంబంధిత శాఖకు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక తహసీల్దార్, తులసి రామ్ ,స్థానిక సర్పంచ్, నరసింహారెడ్డి, ఏ ఈ ఓ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955




# దివ్యాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలి

## 5న ఖమ్మంలో నేషనల్ కాన్ఫరెన్స్
## విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ ఛైర్మన్ గోపాల్‌రావు

**అక్షర కలం: ఖమ్మం ప్రతినిధి :**

దివ్యాంగులకు ఆరు వేల రూపాయల ఫించన్ ఇవ్వాలని, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ ఛైర్మన్ ఎల్.గోపాల్‌రావు డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న ఖమ్మంలో నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలన్నారు. ఎన్నికల హామీ మేరకుస్థానిక సంస్థలలో దివ్యాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్లు ప్రకటించాలన్నారు. అన్ని ప్రభుత్వ




శాఖలలో నాలుగు శాతం ఉద్యోగాల భర్తీ చేయాలన్నారు. వికలాంగులరోస్టర్లు పది లోపు సవరించాలన్నారు. ఎస్ఆర్‌డి జిఓను తక్షణమే ఇవ్వాలన్నారు. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్ల కల్పించాలన్నారు. దివ్యాంగుల శాఖ స్వతంత్రత జిఓ అమలు చేస్తూ అన్ని జిల్లాల్లో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలన్నారు. సహకార సంస్థను బలోపేతం చేస్తూ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. సంస్థకు ఉన్న ఆస్తులను దివ్యాంగుల సంక్షేమ అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. 50 లక్షల విల్వైన ఆరోగ్య భద్రత బీమా కార్డు ఇవ్వాలన్నారు. దివ్యాంగుల డిమాండ్లను పరిశీలించి పరిష్కరించాలని, లేకుంటేవిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. 5న జరిగే కాన్ఫరెన్సను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కోర్ కమిటీ వైస్ ఛైర్మన్ అందె రాంబాబు, విహెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు సుజాత సూర్యవంశీ, రాష్ట్ర అధ్యక్షులుకాళ్ల జంగయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవానీ చౌదరి, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బొజ్జా జీవరత్నం, ఎంఎస్‌పి మాజీ అధ్యక్షులు అంజి మాదిగ, ఎంఆర్ పిస్ జిల్లా ఇన్‌ఛార్జి విజయ్ మాదిగ, విహెచ్‌పిఎస్ నాయుకులు భారతి, పుల్లమ్మ, సీతా రాములు, సాయి, ఎంఆర్‌పిస్ నాయుకులు రాము మాదిగ, భాకీ శ్రీను మాదిగ, గాజుల నర్సింగరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రత్యేక దృష్టి సారించారు. మున్నేరు నదిలో ప్రస్తుతం నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో



వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యామ్నాయంగా అనువైన చెరువులను మంగళవారం పరిశీలించారు.పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులు, సంభాద్రి ఉత్సవ కమిటీ తో కలిసి నిమజ్జనానికి అనువైన చెరువులను సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందులో భాగంగా ఖమ్మం అర్బన్ మండలంలోని దంసలాపురం గ్రామపంచాయతీ లోని కొత్తూరు చెరువు సందర్శించి పరిశీలించారు.గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన భద్రతా, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.నిమజ్జన ప్రాంతాల్లో విగ్రహాల తరలింపు, వాహనాల రాకపోకలు, పార్కింగ్, భక్తుల భద్రత తదితర అంశాలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఈ సందర్భంగా సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా జరిగేలా పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఎస్బి ఏసీపీ మహేష్, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, భానుప్రకాష్, సంభాద్రి ఉత్సవ కమిటీ వినోద్ లాహుటి, విద్యాసాగర్ శ్రీహరి, ప్రసన్నకృష్ణ,సుధాకర్ యుగేందర్ శర్మ, సురేష్ శర్మ పాల్గొన్నారు.

## హెల్మెంట్, నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్: తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ

**అక్షర కలం/ తల్లాడ :**

ద్విచక్ర వాహనాలకు సరియైన నంబర్ ప్లేట్, హెల్మెంట్



లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. తల్లాడ లో మంగళవారం సరైన నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలు పాల్పడి తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా ఏసీపీ సారంగపాణి పర్యవేక్షణలో ముమ్మర తనిఖీ చెప్పటారు. సరైన నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, సరైన నెంబర్ ప్లేట్లు తెచ్చుకొని అమర్చిన వాహనాలకు వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నిలపడం ద్వారానే జరుగుతున్నాయని, అదేవిదంగా మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, రోడ్లపై తిరిగే వాహనాలకు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. పెండింగ్ ఛానళ్లు చెల్లించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు తీసుకుంటున్న ట్రాఫిక్ నిబంధనలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రముఖుల అండతో జడ్పీటీసీ బరిలో పాల్వంచ దుర్గ...!

### నీకు మేము ఉన్నామంటూ రాజకీయ, ప్రముఖుల మద్దతు

**అక్షర కలం/ పినపాక.**

మణుగూరు జడ్పీటీసీ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వేషన్ కావడంతో ఆ స్థానానికి మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ పేరు వినిపిస్తోంది. ఉన్నత విద్యావంతురాలు, గత అనుభవం, ప్రజల్లో ఉన్న పట్టు ఆమెకు కలిసి వచ్చే అంశాలు.

**విద్యార్హతల్లోనూ ముందు...**

ఆదివాసీ మహిళ అయిన పాల్వంచ దుర్గ పోస్ట్ గ్రాడ్యుయేట్ - ఎం.ఏ, బీఈడీ, రూరల్ డెవలప్మెంట్ వంటి ఉన్నత చదువులు చదివిన మహిళ. చదువుకున్న నాయకురాలిగా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించే సామర్థ్యం ఉన్న వ్యక్తిగా గుర్తింపు పొందారు.



**గతంలో జెడ్పిటిసిగా అభివృద్ధికి కృషి...**

గతంలో జడ్పీటీసీగా పనిచేసిన సమయంలో మండల పరిధిలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిత్యం కృషి చేశారు. రోడ్లు, విద్య, తాగునీరు, మహిళా సంక్షేమం వంటి అంశాల్లో తనదైన ముద్ర వేశారు.

**కొందరు రాజకీయ, ప్రముఖుల అండదండలు...**

ప్రస్తుతం పలువురు రాజకీయ ప్రముఖులు, సామాజికవేత్తలు "నీకు మేము ఉన్నాం" అంటూ ఆమెకు అండగా నిలుస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలలో సరైన విద్యావంతులైన మహిళా అభ్యర్థులు లేకపోవడంతో పాల్వంచ దుర్గకే ప్రజల ఆశీస్సులు ఎక్కువగా ఉన్నట్లు స్థానికంగా చర్చ సాగుతోంది. నిత్యం ప్రజల్లో ఉంటూ సేవా కార్యక్ర మాలు చేస్తూ, మహిళా చైతన్యం, గిరిజన హక్కుల కోసం పనిచేస్తున్న ఆమె ఈసారి జడ్పీటీసీగా గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

## నిరుద్యోగంపైసమరశంఖం పూరిస్తాం. .. ఏఐవైఎఫ్ జిల్లా నాయకత్వం

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభ లో భద్రాచలం డివిజన్ నుండి జిల్లా కమిటీలోకి ఏ ఐ వై ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంయుక్త కార్యదర్శిగా సాధన పల్లి సతీష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఏవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా కొక్కిరేణి అశోక్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




కౌన్సిల్ సభ్యులుగా నారు పొంగు ఏసు, పసుపులేటి సాయి క్రాంతి కుమార్ లను ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి సాధన పల్లి సతీష్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో యువత సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయాయాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామనిహామీనినెరవేర్చలేకపోయారని, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, మాయమాటలు చెప్పి ఇప్పటివరకు యువతకు ఎటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టి యువత నిరుద్యోగ సమస్యల పైన ఉద్యమ ఉద్యమించకుండా తప్పుతో పట్టిస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఇటీవల కాలంలో జంజి బుద్ధింకల యువత ఉద్యమం కేంద్రాన్ని కుదిపేసిందని నీటి విద్యార్థులు దేశంలో అనేకమంది చనిపోయారని దీనికి కారణమైన కేంద్రమంత్రిరాజీనామాచేసేంతవరకు యువత విద్యార్థులు ఐక్యంగా ఢిల్లీ నడిబొడ్డున పెద్ద ఎత్తున దీక్షలు చేపట్టి ఉద్యమించడం వల్ల కేంద్ర మంత్రి రాజీనామా చేయడం ఈ దేశంలో యువత విద్యార్థులు తలుచుకుంటేఏదైనాసాధించగలరని నిరూపించారని అన్నారు. భవిష్యత్తులో ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిరుద్యోగ సమస్య పైన యువత సమస్య పైన పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని మమ్ములను ఎన్నిక చేసినటువంటి రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ యొక్క పత్రిక ప్రకటన విడుదల చేయడం జరుగుతుంది.

## ఊకె శిరీష పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడి ని కఠినంగా శిక్షించాలని ఆశా వర్కర్ల నిరసన.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

ఒకే శిరీష పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని మృతురాలి కుటుంబానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 50 లక్షలఎక్స్ గ్రేషియా కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఆశ వర్కర్స్ యూనియన్ ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఆగస్టు 28 అర్ధరాత్రి హైదరాబాదులోని తుక్కుగూడలో ప్రైవేటు హాస్పటల్లో నర్సుగా పనిచేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం ములకలపల్లి మండల వాసి ఊకే శిరీష ను బీహార్ కు చెందిన మెకానిక్ సనావుల్లా అత్యంత కిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని చట్ట ప్రకారం వెంటనే కఠినంగా శిక్షించాలని ఆశ వర్కర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ ఊకే శిరీష నిరుపేద కుటుంబంలో జన్మించిందని, ములకలపల్లి మండలంలో వారి తల్లి కూలి నాలి చేసి శిరీషను నర్సింగ్ చేయించిందని ప్రస్తుతం శిరీష ప్రైవేటు హాస్పిటల్ తుక్కు గూడ హైదరాబాద్ లో నర్సుగా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తుందని అలాంటి గిరిజన కుటుంబానికి చెందిన శిరీష మృతికి కారణం భద్రతా వైఫల్యమేనని దానికి బాధ్యత వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శిరీష కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని యాభై లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ సంపూర్ణ, ఈ అరుణ, బి అనూష, మీనా, ఏ శ్రీనివాసరావు, జి ఉమా, డి సునీత, రేణుక, అరుణ, రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.




## ట్రాన్స్ జెండర్స్ అందరితో సమానంగా గౌరవంగా జీవించేలా స్వయం ఉపాధి..

**- శుభకార్యాలకు వెళ్లి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు..**

**- చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు**

**ఖమ్మం పోలీస్ కమిషనర్..**





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ట్రాన్స్‌జెండర్స్ సమాజంలో అందరితో సమానంగా గౌరవంగా జీవించేలా స్వయం ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నాలు చేయాలని, అందుకు అవసరమైన సహకారం అందేలా ప్రయత్నం చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్స్ తో సమావేశం నిర్వహించారు. అయితే శు భకార్యాలు, వివాహాలు, ఇతర కార్యక్రమాలకు వెళ్లి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రాన్స్‌జెండర్స్ పై ఉన్న వివక్షను తొలగించి సమాజంలో సొంతంగా బతికేలా జీవనోపాధి కోసం పోలీస్ అధికారులు ప్రయత్నం చేస్తామనడం ఒక సానుకూల పరిణామం అని పలువురు ట్రాన్స్‌జెండర్స్ హర్షం వ్యక్తం చేశారు.

## . "ఊకే శిరీష పై" అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**- ఆదివాసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కురసం సత్యనారాయణ..**

**అక్షర కలం/ ఉమ్మడి ఖమ్మం బ్యూరో:**



ఉమ్మడి ఖమ్మం జిల్లా ములకలపల్లి మండలం చాటిగూడెం గ్రామానికి చెందిన శిరీష అనే నర్సు బతుకుతెరువు కోసం హైదరాబాదులో హాస్పిటల్లో పనిచేస్తుండగా విశ్రాంతి కోసం రూమ్ కి వెళ్ళిన శిరీషపై విశ్రాంతి గదిలోకి వెళ్లి అత్యాచారం చేసి చంపేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆదివాసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు కురసం సత్యనారాయణ కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కురసం సత్యనారాయణ మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ హైదరాబాద్ తుక్కగుడాలోని ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్న నర్స్ శిరీష శుక్రవారం తన విశ్రాంతి గదిలో ఉండగా సైనా ఉలా అనే వ్యక్తి బలవంతంగా రూమ్ లోకి వెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడానికి ఖండించారు . 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఆడపిల్ల ఒంటరిగా ఉండే పరిస్థితి డ్యూటీలు చేసే పరిస్థితి బయట తిరిగే పరిస్థితి లేదని వారు అన్నారు. అంతకు ముందు నిర్భయ మొన్న ఆర్జీకే ఈరోజు హైదరాబాదులో జరిగే ఘటనలు ఆడపిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ఆ మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆయన అన్నారు మహిళలకు పనిచేసే ప్రదేశాలలో బయట రక్షణ కల్పించాలని శిరీషను అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఊకె శిరీష మృతికి కారణమైన నిందితుడిపైకఠినచర్యలుతీసుకోవాలి.

**బి ఆర్ ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ -- నివాళులు.**

**అక్షర కలం./ భద్రాచలం**

ఊకె శిరీష మృతి అత్యంత విషాదకరమైన ఘటన అని, ఆమె కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని దీ=ా పార్టీ మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్ అన్నారు.శిరీష మృతికి కారణమైన నిందితుడిపై ప్రభుత్వం ఎలాంటి జాప్యం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టపరంగా అత్యంత కఠినమైన శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి, శిరీష కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ ఘటనకు నిరసనగా దీ=ా పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించి, ఊకె శిరీషకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిళల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిపై ప్రజల్లో ఆందోళన నెలకొందని, మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆకోజు సునీల్ కుమార్ అన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయా హోం మంత్రి ఎక్కడ ఉన్నారు? మహిళలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని ఆయన ప్రశ్నించారు. శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున తన గొంతును వినిపిస్తుందని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు కావూరి సీతా మహాలక్ష్మి,ఎండి ముంతాజ్, ఏలూరు ప్రియాంక, గంపల రవి కుమారి, మదారి, ఏనిక శిరీష, రహీమున్, నరసమ్మ, కామేశ్వరి, సలోమి, రమణ. పార్టీ నాయకులు మోరాల డానియల్ ప్రదీప్, అయినాల రామకృష్ణ, కొల్లిపాక శివ, బాడిస నాగరాజు తదితరులు ఉన్నారు



అక్షరకలం
తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్ - వనపర్తి - నారాయణపేట
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీఎం ప్రధాన కార్యదర్శి

నారాయణపేట, సెప్టెంబర్, 01, (అక్షర కలం)

నారాయణపేట:రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 4న నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఐఏఎస్ మంగళవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి మద్దూరు పరిసర ప్రాంతాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పనులు, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా మద్దూరు సమీపంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం చింతల్‌దిన్నె మార్గంలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల/కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి పనుల పురోగతిని సంబంధిత



అధికారులను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల/కళాశాల నిర్మాణ ప్రాంగణంలో భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్, పనుల టైమ్‌లైన్‌తో కూడిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి మార్చి నెలలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించారు. మద్దూరు సమీపంలోని డిగ్రీ కళాశాల భవనం వద్ద ఒక స్థలంతో పాటు చింతల్‌దిన్నె సమీపంలోని మరో స్థలాన్ని పరిశీలించి, హెలిప్యాడ్ ఏర్పాటుకు అవసరమైన భద్రతా, సాంకేతిక ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సీఎం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ అధికారులను ఆదేశించారు.

## పేట ఎమ్మెల్యే, కుంభం శివ కుమార్ రెడ్డిలు ఏ పదవి కేటాయించిన వాటిని స్వీకరిస్తాం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బంగారు ఉంగరాల వెంకట్ రెడ్డి.....

నారాయణపేట, సెప్టెంబర్, 01 (అక్షర కలం)



నారాయణపేట జిల్లాలో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెంపర్ణికా రెడ్డి మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమ్మం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తనకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎలాంటి పదవి ఇచ్చినా మనస్ఫూర్తిగా స్వీకరిస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బంగారు ఉంగరాల వెంకటాపూర్ వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరికల్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగారు ఉంగరాల వెంకట్ రెడ్డి తనకు కాంగ్రెస్ పార్టీ తరఫున నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుంభం శివ కుమార్ రెడ్డిలు కేటాయించిన పదవులను మనసార స్వీకరిస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటాపూర్ ఉంగరాల వెంకట్రెడ్డి తెలిపారు. నారాయణపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## ఆకస్మిక తనిఖీలతో విద్యా ప్రమాణాలపై డీఈఓ దృష్టి

విద్యార్థుల అభ్యసన స్థాయిని స్వయంగా పరిశీలించిన విజయలక్ష్మి

చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



గద్వాల్ టౌన్ అక్షరకలం:

జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖాధికారి కె. విజయలక్ష్మి మంగళవారం వడ్డేపల్లి మండలంలోని పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ రామాపురం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాబోధన, విద్యార్థుల అభ్యసనా ప్రమాణాలు, మధ్యాహ్న భోజనం, పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. 9వ తరగతి గణిత బోధన తరగతిని పరిశీలించిన డీఈఓ.. ఉపాధ్యాయులు ఐ ఎఫ్ పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్) వినియోగిస్తూ బోధిస్తున్న తీరును గమనించారు. అనంతరం విద్యార్థులను తరగతి స్థాయికి అనుగుణంగా ప్రశ్నలు అడిగి వారి అవగాహన, అభ్యసనా సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు. విద్యార్థుల స్పందన, అభ్యసనా స్థాయి సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను పరిశీలించారు. వంటకు వినియోగిస్తున్న బియ్యం, ఇతర రేషన్ సరుకుల నాణ్యతను పరిశీలించడంతో పాటు వంటశాల పరిసరాలు, పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణను తనిఖీ చేశారు. కిచెన్ గార్డెన్, విద్యార్థుల క్రీడా కార్యకలాపాలు, క్రీడా సామగ్రిని కూడా పరిశీలించారు. అనంతరం ఎంపీపీఎస్ జిలేడు దిన్నె పాఠశాలను సందర్శించిన డీఈఓ 4, 5వ తరగతి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. తెలుగు, ఆంగ్లం చదవడం, చదివిన అంశాన్ని అర్థం చేసుకోవడం, గణితంలోని ప్రాథమిక ప్రక్రియలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేశారు. విద్యార్థుల అభ్యసనా స్థాయిని మరింత మెరుగుపరిచేందుకు ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఈఓ సూచించారు. చదవడం, రాయడం, గణిత ప్రాథమిక నైపుణ్యాలు, భాషా సామర్థ్యాలపై నిరంతరం సాధన చేయించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో ఉన్న అభ్యసనా లోపాలను గుర్తించి, వాటిని అధిగమించేలా ప్రత్యేక బోధనా చర్యలు చేపట్టి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యా ప్రమాణాల పెంపుతో పాటు పాఠశాలల్లో పరిశుభ్రత, పారిశుధ్యం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని డీఈఓ స్పష్టం చేశారు.

## తూకపు యంత్రాలకు ధ్రువీకరణ ముద్రలు తప్పనిసరి.

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలకు ధ్రువీకరణ ముద్రలు తప్పనిసరి అని జిల్లా తూనికలు, కొలతల అధికారి రవీందర్ అన్నారు. గద్వాల పట్టణంలోని పలు మటన్, చికెన్ దుకాణాల్లో తూనికలు, కొలతల శాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా వినియోగదారులు కొనుగోలు చేసిన మటన్, చికెన్‌ను పునఃతూకం వేసి, దుకాణదారులు ఇచ్చిన బరువును సరిచూశారు. ఈ సందర్భంగా తూకంలో ఎలాంటి వ్యత్యాసాలు గుర్తించలేదని తెలిపారు. అయితే, దుకాణాల్లో వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ త్రాసులను తనిఖీ చేయగా, ధ్రువీకరణ ముద్రలు లేని తూకపు యంత్రాలును వినియోగిస్తున్నట్లు గుర్తించడంతో 5 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దుకాణ యజమానులు వినియోగదారులకు సరైన తూకం అందించాలని, ఎలక్ట్రానిక్ త్రాసులను తనిఖీ చేయించి ధ్రువీకరణ ముద్ర వేయించుకోవాలని ఆదేశించారు. అలాగే వినియోగదారులు తూకాన్ని సరిచూసుకునేందుకు ప్రతి త్రాసు వద్ద ప్రమాణ బరువులను అందుబాటులో ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలలో తూనికలు, కొలతల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి.

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు అవసరం.

ఉత్సవ కమిటీ, మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలి.

అధికారులతో సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ.

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

గణేష్ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి వివిధ శాఖల అధికారులతో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణలో పాటించాల్సిన జాగ్రత్తలు, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. డివిజన్, మండల స్థాయిలోనూ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వహకులతో సంబంధిత అధికారులు సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చేయాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు విద్యుత్ శాఖ అధికారులతో నిర్వాహకులు సేఫ్టీ సర్టిఫికేషన్



తీసుకునేలా చూడాలన్నారు. వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించే సమయంలోనూ కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా నుంచి నది అగ్రహారం వెళ్లే దారిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో బీచుపల్లి, నది అగ్రహారంలోనీ కృష్ణానది వద్ద పెద్ద సంఖ్యలో నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో అక్కడ ముఖ్యమైన రోజుల్లో క్రేన్సుతోపాటు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. లైటింగ్, భారీ కేడ్స్ కూడా అవసరమని, ప్రధాన రహదారుల్లో గతుకులు లేకుండా మరమ్మత్తులు చేయించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. నిమజ్జనం రోజుల్లో నిర్దేశిత సమయాల్లో మద్యం దుకాణాలను మూసివేయడం అవసరమని, ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా పోలీస్ శాఖ అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. వినాయక మండపాల వద్ద రాత్రి 10 గంటల తర్వాత మైక్ శబ్దాలు ఉండరాదని, ముఖ్యంగా ఆసుపత్రులు, విద్యాసంస్థల సమీపంలో డీజే సౌండ్స్ లేకుండా చూడాలన్నారు. శానిటేషన్, తాగునీరు, అత్యవసర వైద్య సదుపాయాలు, తదితర అన్ని విషయాల్లో సంబంధిత అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి జిల్లాలో వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేలా పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామన్నారు. బీచుపల్లిలోని కృష్ణా నది వద్ద నిమజ్జనం చేసేందుకు జిల్లా నుంచే కాకుండా వనపర్తి, కర్నూల్, మహబూబ్ నగర్ వంటి దూర ప్రాంతాల నుంచి కూడా విగ్రహాలు తీసుకొస్తుంటారని, అక్కడ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలోని జాతీయ రహదారిపై పలుచోట్ల రోడ్డు పనులు జరుగుతుండడంతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సూచిక, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఆయా శాఖల అధికారులతో వాట్సాప్ గ్రూపుల సహాయంతో వివిధ ప్రాంతాల్లోని వినాయక ఉత్సవాల పరిస్థితులపై సమీక్షించేలా చూస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ లను, హెల్ప్ లైన్లను ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాహ్య మూల్యాంకనం పేరుతో అసలు సమస్యలను పక్కదారి పట్టిస్తున్న అధికారులు

ఉపాధ్యాయులపై అదనపు భారం మోపి..బోధనా సమయాన్ని తగ్గించొద్దు

జిఓ నెంబర్.25ను సవరించి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలి.

గద్వాల్ టౌన్ అక్షరకలం:

విద్యారంగాన్ని పటిష్టం చేయాల్సిన అధికారులు అసలు సమస్యలను పరిష్కరించకుండా బాహ్య మూల్యాంకనం పేరుతో కొత్త విధానాలను తీసుకువస్తూ ఉపాధ్యాయులపై అదనపు పనిభారం మోపుతున్నారని ప్రైవేట్ స్కూల్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ (పి ఎస్ హెచ్ ఎం ఏ) జోగులాంబ గద్వాల జిల్లా శాఖ తీవ్రంగా ఆక్షేపించింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నాణ్యమైన విద్యా



ప్రమాణాలు పెంపొందించాలంటే ముందుగా పాఠశాలల్లో బోధన సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచేందుకు సహపాఠ్య కార్యక్రమాలకు కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో తరగతికి ఒక ఉపాధ్యాయుడు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేని పరిస్థితి నెలకొని ఉన్న సమయంలో ఉపాధ్యాయులను మండల కేంద్రాలకు పేపర్ల మూల్యాంకనం కోసం పంపిస్తే పాఠశాలల్లో బోధన ఎలా కొనసాగుతుందని ప్రశ్నించారు. ఇప్పటికే ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల బోధనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనికి తోడు మూల్యాంకన బాధ్యతలు అప్పగించడం వల్ల బోధనా సమయం మరింత తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ ఏ, ఎస్ ఏ-2 (సమ్మేటివ్) పరీక్షలకు బాహ్య మూల్యాంకనం పేరుతో కొత్త విధానాన్ని అమలు చేయడం ద్వారా ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే పరిస్థితి ఏర్పడుతోందని వారు విమర్శించారు. బాహ్య మూల్యాంకనం వల్ల ఉపాధ్యాయులపై అదనపు పనిభారం పెరగడంతో పాటు విద్యార్థులకు బోధించే విలువైన సమయం వృథా అవుతోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని, ఏకపక్ష విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జి ఓ నెంబర్.25ను సవరించి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని, ప్రతి పాఠశాలకు అవసరమైన (పి ఎస్ హెచ్ ఎం ఏ) ను కేటాయించాలని కోరారు. విద్యారంగంలో వాస్తవ సమస్యలైన ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతులు, బోధనా ప్రమాణాల పెంపుపై దృష్టి పెట్టకుండా కేవలం మూల్యాంకన విధానాలను మార్చడం వల్ల ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. అధికారుల ఏకపక్ష నిర్ణయాలను(పి ఎస్ హెచ్ ఎం ఏ)జోగులాంబ గద్వాల జిల్లా శాఖ తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చెన్నకేశవులు, ఎస్. మునుస్వామి, ప్రెసిడెంట్ శాంతన్న, ఉదయ్ కిరణ్, సుజాత, స్టేట్ సెక్రటరీ కృష్ణారెడ్డి, ప్రవీణ్ కుమార్, రాముడు, సెక్రెటరీస్ శ్రీదేవి, నల్లన్న, రాంబాబు, చంద్రకాంత్, వధన్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 24 గంటలు కరెంటు సరఫరా చేయాలి.

సబ్ స్టేషన్ దగ్గర రైతులు చేస్తున్న ధర్నా కు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

గద్వాల్ అక్షర కలం ప్రతినిధి

ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలో లిసబ్ స్టేషన్ ఆఫీస్ దగ్గర, గట్టు మండలం రైతు సంఘంఆధ్వర్యంలో రైతులకు 24 గంటలు కరెంటు సరఫరా చేయాలని నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున బాసు హనుమంతు నాయుడు పాల్గొని, సంఘీభావం తెలిపారు. అనంతరం, మండల కరెంట్ ఎఈ చెన్నయ్యకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మండలంలోని కొంతకాలం నుండి కరెంటు వ్యవసాయ సాగుకు (3 ఫేస్) కోతలు విధిస్తున్నారు అని అన్నారు.24 గంటలు ఉండాల్సిన కరెంటు 12 గంటలు మాత్రమే ఉంటుంది అని దీనికి కారణం మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు..కరెంట్ కోసం తెలంగాణ రాక ముందు ధర్నాలు చేస్తే,మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం లో చేయాలివస్తుంది అని అన్నారు...వ్యవసాయ పొలాలకు గత కెసిఆర్ గారి ప్రభుత్వం 10 ఏళ్లు 24 గంటలు అందిచ్చిందని గుర్తు చేశారు.... ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, పైగా ఆ 12 గంటల సమయంలో కూడా మధ్య మధ్యలో కరెంటు కోతలు ఉండడం ద్వారా రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటల పాటు కరెంటు ఉంటూ రైతు తనకు ఇష్టం వచ్చినప్పుడు తన పొలానికి నీటిని మళ్లించుకునేవాడు, కానీ నేడు ఈ కరెంటు కోతల వల్ల వేసుకున్న పంటలను ఎండ కొట్టుకునే పరిస్థితి వచ్చింది అని,పైగా ఎల్నినో ప్రభావంతో వర్షాలు కూడా ఈ సంవత్సరం రైతులకు సహకరించడం లేదు, దీనివల్ల పంటలు ఎండుతున్నాయి అని అన్నారు. వెంటనే, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి రైతులకు 24 గంటలు కరెంటు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ రాముడు, ఎస్.రాము నాయుడు, గద్వాల తిమ్మప్ప,ఉప సర్పంచు బాసు గోపాల్, టిఆర్ఎస్ వెంకటేష్,రాజు నాయుడు,జగదీష్,కంగారు తిమ్మప్ప, రాముడు, మల్లికార్జున్,నరసింహులు, రమేష్,నాగరాజు, పరశురాముడు,భీమేష్, లక్ష్మణ,రంగస్వామి, తిమ్మప్ప, వీరేష్, రామాంజనేయులు,ఆంజనేయులు,మరియు నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ అరవింద్ కు సీనియర్ల సెగ

## ఫామ్ హౌస్ మీటింగ్ సక్సెస్ తో అసమ్మతి వాదుల జోష్.

## జగిత్యాలలో మరో భారీ సమావేశానికి సన్నాహం.

జగిత్యాల సెప్టెంబర్ 1 (అక్షర కలం)

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు సీనియర్ల సెగ తాకింది. అరవింద్ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాలకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇటీవల ఓ ఫామ్ హౌస్ లో సమావేశమై అరవింద్ కు వ్యతిరేకంగా కార్యాచరణను రూపొందించారు. ఇప్పటికే అరవింద్ వ్యవహార శైలిపై రాష్ట్ర పార్టీకి, కేంద్ర పార్టీకి ఫిర్యాదు చేయగా అసమ్మతి వాదుల ఫిర్యాదును పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం. దీంతో జగిత్యాల జిల్లా కేంద్రంలో అసమ్మతి వాదులతో మరో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి సమాయత్తమవుతు న్నట్లు సమాచారం. కాగా జగిత్యాల నియోజకవర్గానికి చెందిన సీనియర్ లీడర్లు ముదుగంటి రవీందర్ రెడ్డి, మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోర పెల్లి సత్యనారాయణరావు లు గత రెండు దశాబ్దాలుగా బిజెపిలో వేర్వేరు గ్రూపులకు నాయకత్వం వహిస్తుండగా మొన్నటి ఫార్మ్ హౌస్ సమావేశంలో ఇద్దరు నాయకులు ఒక్కటై ఎంపి అరవింద్ పై తిరుగుబాటు జెండా ఎగరేయడంతో జగిత్యాల నియోజకవర్గంలో బిజెపి సమీకరణాలు మారనున్నాయి. ఎంపీ అరవింద్ ఏకపక్షంగా భోగ శ్రావణి కి పెద్దపీట వేస్తూ గత మూడు దశాబ్దాలుగా పార్టీ కోసం పనిచేసిన నాయకులను, కార్యకర్తలను అవమానాలకు గురి చేస్తున్నారనే ఆరోపణతో రెండు వర్గాలు ఒక్కటయ్యాయి. దీంతో భోగ శ్రావణి జగిత్యాల నియోజకవర్గంలో గడ్డు పరిస్థితిని ఎదుర్కొనే అవకాశం ఉంది. ఇంతవరకు మాజీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ రావు వర్గంతో భోగ శ్రావణి పార్టీ కార్యకలాపాలు కొనసాగించగా ఇప్పుడు సత్యనారాయణ రావు వర్గం శ్రావణి కి దూరం కావడంతో ఇప్పటికిప్పుడు శ్రావణి కొత్త క్యాడర్ ను తయారు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అయితే శ్రావణి కేవలం ఎంపీ అరవిందునే నమ్ముకోవడం... స్థానికంగా ఉండకపోవడం... ఎప్పుడో ఒకసారి జగిత్యాల లో జరిగే ఫంక్షన్లకు చుట్టపు చూపుగా వస్తుండడం తో శ్రావణి నాయకత్వాన్ని నమ్ముకుని కొత్త కార్యకర్తలు బిజెపిలోకి వచ్చే అవకాశం చాలా తక్కువ. మరోవైపు శ్రావణి గత మున్సిపల్





ఎన్నికల్లో పార్టీ నిధులను దుర్వినియోగం చేశారని ఆధారాలతో సహా రాష్ట్ర పార్టీకి ఫిర్యాదు చేయగా రాష్ట్ర పార్టీ శ్రావణి పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఎంపీ అరవింద్ ఇంతవరకు అడ్డుకట్ట వేశాడు. అయితే ఇప్పుడు జగిత్యాలలోని రెండు వర్గాలు ఒకటై మున్సిపల్ నిధుల దుర్వినియోగంపై శ్రావణి పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పార్టీని గట్టిగా డిమాండ్ చేసేందుకు నియోజకవర్గంలోని కార్యకర్తలంతా హైదరాబాదుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఇదే జరిగితే శ్రావణి పై చర్యలు తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి రాష్ట్ర పార్టీకి ఏర్పడితే అది ఎంపి అరవింద్ కు ఎదురుదెబ్బగా మారనుంది. ఇది ఇలా ఉండగా అరవింద్ కూడా పార్లమెంటు స్థాయిలో ఉన్న తన అనుచరులతో రాష్ట్ర పార్టీ ముందు బల ప్రదర్శన చేసేందుకు ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఇటు ఎంపీ వర్గం, అటు ఎంపీ వ్యతిరేక వర్గాలు రెండు కూడా తమ తమ బల ప్రదర్శన చేసేందుకు రాష్ట్ర పార్టీ వద్దకు వెళుతుండడంతో ఇరు వర్గాల బల సమీకరణల కంటే ముందే బిజెపి రాష్ట్ర నాయకత్వం ఇది వర్గాలను కూర్చోబెట్టి సయోధ్య కుదురుతుందా.. లేక తెగేదాకా లాగుతుందా అనే విషయం తేలాల్సి ఉంది.

తిరుగుబాటు వెనక ఉన్న అదృశ్య హస్తం ఎవరిది?

ఎంపీ అరవింద్ పై సీనియర్ల తిరుగుబాటు ఇప్పటికిప్పుడు తీసుకున్న నిర్ణయం కాదని, దీని వెనక బిజెపి పెద్ద నాయకుల హస్తం ఉండి ఉండవచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అరవింద్ వ్యవహార శైలి ఇటు నియోజకవర్గ కార్యకర్తలతో పాటు రాష్ట్ర నాయకులు చాలామందికి కూడా గిట్టడం లేదనేది బహిరంగ రహస్యమే.. అరవింద్ ఒంటెద్దు పోకడ.. నియోజకవర్గంలో తాను చెప్పిందే వేదం.. నేను ఎవరి పేరు చెప్తే వారే లీడర్...ఎవరికి అవకాశం ఇస్తే వారే ఎమ్మెల్యే.... ఇటు రాష్ట్ర పార్టీ తో కానీ, అటు కేంద్ర పార్టీతో కానీ ఎలాంటి సంబంధం లేదు అనే విధంగా వ్యవహరించడం పార్టీలోని చాలామంది పెద్దలకు నచ్చడం లేదనేది బిజెపి శ్రేణుల ద్వారా చర్చకు వస్తుంది. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో పార్టీని ప్రజాస్వామ్యబద్ధంగా నడిపించాలని, వ్యక్తి పూజ కాకుండా సిద్ధాంత పరంగా పార్టీని తీర్చేదిద్దాలని గత కొంతకాలంగా ఆర్ఎస్ఎస్ పెద్దలు ఆలోచిస్తున్నట్టు సమాచారం.. ఆర్ఎస్ఎస్ పెద్దల సూచనతోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఓ బిజెపి ప్రజా ప్రతినిధి చొరవ తీసుకొని సీనియర్ లందరితో సమావేశం నిర్వహించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా ఆ ధైర్యం తోనే ఎంపీ అరవింద్ కు వ్యతిరేకంగా ఫామ్ హౌస్ సమావేశాన్ని నిర్వహించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

# రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01:

భూ వివాదాల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి రాములు తెలిపారు. మంగళవారం జిల్లాలోని భీమిని మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో కొనసాగుతున్న రీ-సర్వే ప్రక్రియపై



మండల తహశీల్దార్, సర్వేయర్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. సర్వే చేసిన విస్తీర్ణానికి సంబంధించి కొ-రిలేషన్ స్టేట్‌మెంట్‌ను పూర్తి చేయాలని, రీ-సర్వే పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోగా ఎలాంటి జాప్యం లేకుండా సర్వే ప్రక్రియ పూర్తి చేసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి పకడ్బందీగా చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01:

ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించి భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. బెల్లంపల్లి మండల కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని చాకేపల్లి గ్రామంలో మండల తహశీల్దార్ కృష్ణ, సర్వే అధికారులు తో కలిసి రీ సర్వే ప్రక్రియను ప్రారంభించారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టంను తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, భూ సమస్యల శాశ్వత పరిష్కారంలో భాగంగా రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 11 నాన్ కడస్టల్ గ్రామాలు, 70 కడస్టల్ గ్రామాలు మొత్తంగా 81 గ్రామాలు రీ -సర్వేకు ఎంపిక కావడం జరిగిందని, తెలంగాణ సర్వే అండ్ బౌండరీ చట్టం ప్రకారం రీ



-సర్వే నిర్వహించడం జరుగుతుందని, చట్టం గురించి అవగాహన కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని తెలిపారు. గ్రామసభల ద్వారా పట్టదారులకు సమాచారం అందించాలని, మొదట గ్రామసభ నిర్వహించి ప్రజలకు సమాచారం అందించి గ్రామ సరిహద్దును నిర్ణయించాలని, గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, అటవీ సంబంధిత భూములను సాధారణ సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జిపిఓల ఆధ్వర్యంలో గుర్తించాలని తెలిపారు. తదుపరి సర్వే బృందంతో పాటు రెవెన్యూ బృందాలు ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం, సర్వే సమయంలో ఖచ్చితంగా ఫీల్డ్ రిజిస్టర్ నిర్వహించాలని, సంబంధిత జిపిఓలు అందుబాటులో ఉండి వివరాలను రికార్డు చేయడం ద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కరణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతి బృందం లక్ష్యానికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకొని సర్వే పనులను పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాల హద్దుల నిర్ధారణకు సంబంధించిన సమాచారం సర్పంచ్ లు, రైతులకు అందించాలని, రీ-సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం తీసుకుని పారదర్శకంగా పనులను పూర్తి చేయాలని తెలిపారు. రీ-సర్వేకు సంబంధించి నిర్ణీత ప్రొఫార్మాలో ఫారాలు అందుబాటులో ఉన్నాయని, నిబంధనల ప్రకారం సక్రమంగా పూర్తి చేసి రికార్డులను సిద్ధం చేయాలని సూచించారు. జిపిఓలు భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి, రీ-సర్వేకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం తాండూర్ మండలం మధునాపూర్ గ్రామ శివారులో వరి సాగు చేస్తున్న రైతులతో బెల్లంపల్లి సబ్ కలెక్టర్, మండల తహశీల్దార్ జ్యోత్స్నతో కలిసి మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని, వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులు మాట్లాడుతూ తమ పొలాలకు సమీపంలో చెరువు ఉందని, అందువల్లనే వరి సాగు చేస్తున్నామని తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల ప్రక్రియ నిర్వహణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనమలిస్ జాబితాలో నోటీసులు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రక్రియను వేగవంతం చేసి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ వివాదాల పరిష్కారం కోసం చేపట్టిన రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తహశీల్దార్ కార్యాలయాలలో సీలింగ్ డిక్లరేషన్‌ను పరిశీలించి, నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01:

జిల్లాలో జాతీయ రహదారి 63 రహదారి నిర్మాణంలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి డిఎఓ రమేష్ తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63 విస్తరణలో అవార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్న సిరిసిల్ల

# హిమ్మత్ నగర్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




వీణవంక, సెప్టెంబర్ 1 ( అక్షర కలం ):

వీణవంక మండలం ఎంపీయుపీఎస్ హిమ్మత్ నగర్ పాఠశాలలో మంగళవారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, మరియు ఉప సర్పంచ్ మ్యాక శ్రీనివాస్ వార్డు సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా ఘన్ముక్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ వేడుకలను గ్రామ సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.. విద్యార్థిని విద్యార్థులు గోపికమ్మల వేషాలతో శ్రీకృష్ణుని వేషాలతో పాటలతో నృత్యాలు చేస్తూ కృష్ణాష్టమి వేడుకలను జరుపుకున్నారు.. ఉట్టికొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం, ఉపాధ్యాయులు వేణు రవళి రజిత ప్రియాంక వార్డ్ సభ్యులు చిలువేరు స్వప్న-రమేష్, బొంతల రవి రావుసాల వినోద పాఠశాల చైర్మన్ రజిత-గట్టయ్య సీనియర్ గ్రామ ప్రజలు అంగన్వాడి కార్యకర్తలు లావణ్య స్వరూప ఆయమ్మలు రాధమ్మ సమ్మక్క విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# సింగరేణి యాజమాన్యంతో చారిత్రాత్మక ఒప్పందాలు



మందమర్రి, సెప్టెంబర్ 01 అక్షర కలం:

సింగరేణి కార్మికుల సమ్మె నోటీస్ లో ఉన్న డిమాండ్లపై ఆగస్టు 27న హైదరాబాద్ లో ఆర్ఎల్సి సమక్షంలో యాజమాన్యంతో జరిగిన చర్చలలో 32 డిమాండ్లలో 23 డిమాండ్లు సాధించడం చారిత్రాత్మకం అని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాధుని సుదర్శన్, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ లు తెలిపారు. మంగళవారం ఏరియాలోని కేకే 5 గనిలో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న పెర్క్స్ పై ఐటి మినహాయింపు, కోల్ ఇండియాలో అమలు అవుతున్నప్పటికీ సింగరేణిలో అమలుకు నోచుకోక, గత ప్రభుత్వ సర్కార్ సంఘం వైఫల్యంతో కాలయాపన జరిగిందని, మొన్న జరిగిన చర్చలలో దీనిని సాధించడం చారిత్రాత్మకమని తెలిపారు. దీనిని జీర్ణించుకోలేని గత బిఆర్ఎస్ సర్కార్ సంఘం టిబిజికెఎస్ విద్రోహ ఒప్పందం అనడం వారి మూర్ఖత్వానికి తార్కాణమని మండిపడ్డారు. కార్మికులకు లాభాల్లో వాటా సైతం అతి త్వరలో ప్రకటిస్తూ, దసరా పండుగ వరకు ఇప్పించేందుకు ఒప్పందం చేసుకున్నామని, మిగతా డిమాండ్లు సర్క్యులర్ రూపంలో ఇచ్చేందుకు ఒప్పందాలు చేసుకున్నామని వివరించారు. ఈ ఒప్పందాన్ని కార్మికులు మంచి ఒప్పందమని హర్షిస్తుంటే కొన్ని సంఘాలు కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టించేందుకు దుష్ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. గతంలో గెలిచిన సర్కార్ సంఘాలు ప్రభుత్వంపై ఏనాడు ఉద్యమాలు, సమ్మెలు చేయకుండా ప్రభుత్వాల వద్ద మోకరిల్లి పైరవీలకు అలవాటుపడి, కోట్లు దండుకున్నాయని, అలాంటి సంఘాలు ఎర్రజెండా సంఘమైన ఏఐటీయూసీ యూనియన్ ను విమర్శించడం సూర్యునిపై ఉమ్మి వేయడమేనని ధ్వజమెత్తారు. సింగరేణిలో కార్మిక వర్గం కోసం, కార్మిక హక్కుల కోసం 80 ఏళ్ల చరిత్ర గల ఏఐటీయూసీ యూనియన్ మొక్కవోని ధైర్యంతో పనిచేస్తోందని, కార్మిక వర్గ ఆశీస్సులతో 4 సార్లు గుర్తింపు సంఘంగా ఎన్నికయ్యామని, రానున్న రోజుల్లో కార్మిక హక్కుల కోసం ప్రాణత్యాగాలకైనా సిద్ధపడే సంఘమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, ఏరియా నాయకులు సోమిశెట్టి రాజేశం, పెద్దపెల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, పిట్ కార్యదర్శి సిహెచ్పి శర్మ, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింగ్, పిట్ నాయకులు పంగ చంద్రశేఖర్, ప్రేమ్ లాల్, సట్ల కొండయ్య, కాసం సమ్మయ్య, భగవాన్ రెడ్డి, హేమ చందు, ఊరుకొండ శ్రీకాంత్, గుగ్లోత్ రాంబాబు లు పాల్గొన్నారు.

# సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలి

మండల తహశీల్దార్ కార్యాలయంలో ఉద్యోగుల నిరసన

మందమర్రి, సెప్టెంబర్ 01 అక్షర కలం:

పాలక ప్రభుత్వాలు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. టిజిఈజేఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ విద్రోహ దినం పాటిస్తున్న నేపథ్యంలో, పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, 2004 నుంచి అమలులో ఉన్న సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం ప్రభుత్వానికి సేవ చేసిన ఉద్యోగి, ఉపాధ్యాయుడు పదవీ విరమణ తర్వాత తన మిగతా జీవితాన్ని ఎలాంటి ఆందోళన లేకుండా ఆనందంగా గడపాలంటే ఓపిఎస్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ వల్ల ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ అయిన ఓపిఎస్ ను అమలు చేయడంతో పాటు పెండింగ్ లో ఉన్న పిఆర్సి, డిఏ లను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అడిషనల్ తహశీల్దార్ ఆనంద్ కుమార్, నాయబ్ తహశీల్దార్ సంతోష్ కుమార్, గిర్దావర్ అంజన్ కుమార్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






# ఏరియాలో 105 శాతం బొగ్గు ఉత్పత్తి.. ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమర్రి, సెప్టెంబర్ 01 అక్షర కలం:**

సింగరేణి ఏరియాలో ఆగస్టు--2026 మాసంలో 105 శాతం బొగ్గు ఉత్పత్తి, 102 శాతం ఓబి తొలగించడం సాధించామని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ఆగస్టు--2026 మాసానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, కార్మిక సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ?ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, ఏరియాలో కీర్తి ఓసిపి ముందు ప్రాంతమైన దుబ్బగూడం వాసులకు సింగరేణి ఆర్ అండ్ ఆర్ కాలనీలో రెండు గుంటల స్థలం సింగరేణి యాజమాన్యం ఇవ్వడం జరిగిందని, ఆ కాలనీలో మొదటి గృహప్రవేశం ఇటీవలే నిర్వహించగా, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను సైతం పరిశీలించామని, కొద్దిరోజుల్లో అక్కడ కొత్త కాలనీ ఏర్పడబోతుందని తెలిపారు. భూగర్భ




గనులలో ఉద్యోగుల గైర్హాజరు వలన ఉత్పత్తికి కొంత విఘాతం కలుగుతుందని, ఈ సమస్యను అధిగమించడానికి యూనియన్ నాయకులతో కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామన్నారు. రామకృష్ణాపూర్ ఓసిపికి అటవీ శాఖ అనుమతులు చివరి దశలో ఉన్నాయన్నారు. ఉద్యోగులు, అధికారుల సహాయ సహకారాలతో అండర్ గ్రౌండ్ గనులలో వంద శాతం ఉత్పత్తి సాధించేలా, అలాగే ప్రతి ఒక్కరూ రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ?ప్రతి నెల సంక్షేమ అధికారులు, పర్సనల్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఉద్యోగులకు సిఎంపిఎఫ్, పెన్షన్లు వంటి సేవలు ఎలాంటి జాప్యం ఏం లేకుండా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, కొత్తగా పెన్షన్ క్లెయిమ్ లను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు ప్రయాస్ అనే నూతన పద్ధతిని అమలులోకి తెచ్చామన్నారు. ?కేంద్ర మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు క్లెయిమ్ లన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, జీరో పెండింగ్ లక్ష్యాలు చేరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. గనులలో క్యాంటీన్ వంటి అంశాలపై ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ఏరియా డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్, డిజిఎం ఐఈడి కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం

**ఢిల్లీ సభలో సీపీఐ నేతల పిలుపు**



**మందమర్రి, సెప్టెంబర్ 01 అక్షర కలం:**

దేశంలో ప్రజలపై భారాలు మోపుతూ, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి వనం సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగిన బదాలావ్ జరూరి హై, మార్పు కావాలి భారీ బహిరంగ సభకు వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని విమర్శించారు. కార్మికులు, రైతులు, కూలీలు, యువత, మహిళలు, పేదల హక్కులను కాల రాస్తూ కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వాలు అండగా నిలవడం దుర్మార్గమని మండిపడ్డారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, కార్మిక హక్కులపై దాడులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజల కష్టాలను పట్టించుకోని పాలనకు చరమగీతం పాడి, ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకున్న ప్రత్యామ్నాయ విధానాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మార్పు కోసం నినాదాలు మాత్రమే కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రజల హక్కులపై దాడి జరిగితే చూస్తూ ఊరుకోమని, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొడతామని, దేశంలో నిజమైన మార్పు కోసం ఐక్య పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి తాళ్లపల్లి వీరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంటోనీ దినేష్, సీపీఐ మండల ప్రచార కార్యదర్శి రోడ్డ నరేష్, సీపీఐ క్యాతనపల్లి మున్సిపాలిటీ 6వ వార్డ్ కౌన్సిలర్ మద్దెల శంకర్, తాళ్లపెల్లి మధుకర్, సీపీఐ సీనియర్ నాయకులు చిల్ల పోశం లు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్**




**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01:**

మాదకద్రవ్యాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా వారి సామర్థ్యాన్ని, శక్తిని, జ్ఞానాన్ని నశింపజేస్తాయని, సంబంధాలకు దూరం చేసి భవిష్యత్తును నాశనం చేస్తాయని, ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు బానిస కావద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐటిఐ, ఏటిసి కళాశాలలో మంగళవారం విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ అడిక్షన్, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ఐటీఐ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ సునీల్ తో కలిసి ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, సుమారు 400 మంది ఐటీఐ విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ, మత్తులో ఉండటం స్వల్పకాలిక ఆనందమే అయినా దీర్ఘకాలంలో ఊపిరితిత్తులు, కాలేయ వ్యాధులు వంటి తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తాయని తెలిపారు. మాదకద్రవ్యాలు వాడటం వల్ల నియంత్రణ కోల్పోయి వ్యసనంగా మారి విజయ అవకాశాలను దెబ్బతీస్తుందని, చట్టవిరుద్ధమైన డ్రగ్స్ కలిగి ఉండటం వల్ల జీవితంలో ఎన్నో కష్టాలు వస్తాయని వివరించారు. యువత, విద్యార్థులు తమ లక్ష్యాలకు అడ్డు వచ్చే ఇలాంటి అనర్థాలకు దూరంగా ఉండాలని, ఎన్నో ప్రాంతాలు, గ్రామాల నుంచి వచ్చి చదువుకుంటున్న మీరు ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని, చెడు అలవాట్లు, చెడు ఆలోచనలు భవిష్యత్తును నాశనం చేస్తాయని సూచించారు. ప్రతినెలా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిల్, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సునీల్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, రషీద్, సీహెచ్ఓ లు నాందేవ్, కాకిరాల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పున్నమయ్య, ఆప్తాల్మిక్ అధికారి శంకర్, ఐటీఐ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు అందజేత

**మందమర్రి, సెప్టెంబర్ 01 అక్షర కలం:**

సింగరేణి ఏరియా జీఎం కార్యాలయంలో మంగళవారం వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులకు ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ క్యాడర్ స్కీమ్ పదోన్నతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, పదోన్నతులు పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు క్రమశిక్షణతో, చక్కటి ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ, సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి ఉన్నతమైన పదోన్నతులు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం



పర్సనల్ సిహెచ్ అశోక్, ఏజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్వీఎస్ఆర్కె ప్రసాద్, డీజీఎం సర్వే బుఖ్యా దేశాయ్, సీనియర్ పీఓ సురేందర్, పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాయలింగు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా సిపిఎస్

**సిపిఎస్ విధానాన్ని తొలగించి.. పాత ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి**

**పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా టీజీఈజేఏసి ఆధ్వర్యంలో నిరసన**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01:**

రాష్ట్రంలో సెప్టెంబర్ 1, 2004న నియామకం అయిన ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట సిపిఎస్ విధానం శాపంగా మారిందని తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఈజేఏసి) జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రెటరీ జనరల్ వనజా రెడ్డి లు తెలిపారు. మంగళవారం పెన్షన్ విద్రోహ దినం, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి టిజిఈజేఏసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయం (ఐడిఓసి) వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన ప్రదర్శన నిర్వహించారు. టిజిఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, సెక్రెటరీ జనరల్ వనజా రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల అసోసియేషన్ ప్రతినిధుల తోపాటు ఆఫీస్ సబార్డినేట్ నుండి జిల్లా అధికారి స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్క ఉద్యోగి హాజరై, నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ముందుగా ఐడిఓసి ముఖ ద్వారం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ, సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు రోడ్డున పడి చిన్న భిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సిపిఎస్ విధానం వలన ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతిని సిపిఎస్ ఉద్యోగుల భవిష్యత్తు అంధకారంలో పడుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సిపిఎస్ విధానాన్ని తొలగించి, పాత ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సంఘాన్ని ఐక్యంగా కృషి చేయాలని



కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లైన 2వ పిఆర్సిని 51 శాతంతో తక్షణమే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 6 విడతల డిఏ లను వెంటనే విడుదల చేయాలి డిమాండ్ చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన నూతన హెల్త్ స్కీం (ఎన్ఈహెచ్ఎస్) ను సమర్థవంతంగా తక్షణమే అమలు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న 12 వేల కోట్ల రూపాయల అన్ని బిల్లులు ఒకేసారి క్లియర్ చేయాలని, ప్రతి నెల 2000 కోట్ల రూపాయలను ఆరు నెలల లోపు విడుదల చేసి, ఉద్యోగుల బకాయిలను త్వరితగతిన చెల్లించాలన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అయినందున ఉద్యోగులకు 17 శాతం హెచ్ఆర్ఏ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగుల ఆర్థిక, సామాజిక, సేవా ప్రయోజనాలకు సంబంధించిన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, వెంటనే చర్చలకు పిలిచి, సమస్యలు తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. టిజిఈజేఏసి జిల్లా సెక్రెటరీ జనరల్ వనజా రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల, ఉపాధ్యాయ పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని తొలగించి, వెంటనే పాత పెన్షన్ విధానం ఆయన ఓపీఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి, ప్రతి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఈజేఏసి అదనపు సెక్రెటరీ జనరల్ కే శంకర్, కో చైర్మన్లు జి చక్రపాణి, శ్రీనివాస్ దేశ్ పాండే, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, భూముల రామ్మోహన్, బట్టారి వెంకటేశ్వర్లు, గుండేటి నాందేవ్, సుమిత్, పోడేటి సంజీవ్, పొలాస సత్యనారాయణ, ధరణికోట వేణుగోపాల్, పత్తి సత్తయ్య, బి ప్రభాకర్, దుర్గాప్రసాద్, బి రామ్మోహన్, కేవీఎల్ఎన్ మూర్తి, రాజేశ్వర్, ఎండి అజర్, రాసపల్లి రవి, జి రాజగోపాల్, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ లు బొడ్డు శ్రావణ్ కుమార్, ఏ సుధాకర్, వైస్ చైర్మన్లు బి మోహన్, జి రాజా వేణు, టిఎస్సిపిఎస్ నాయకుడు ఆళ్ల రాజేందర్ రెడ్డి, పి నరేందర్, ఓ కృష్ణ, బి మనోజ్, మోతె జయ కృష్ణ, సూరినేని గంగాధర్, బన్న రవీందర్, ఎస్ కిషన్, బాలకృష్ణ, ఏ సునీత, ఎన్ గోపాల్, బెజ్జంకి జగన్, మోషీన్, అహ్మద్, వెంకటరమణ, ఎం రమేష్, రాథోడ్ రమేష్, ఫైనాన్స్ కార్యదర్శి అనుముల సతీష్ కుమార్, పబ్లిసిటీ కార్యదర్శి జే రాంకుమార్, కార్యదర్శులు నడిమెట్ల సత్యనారాయణ, తిరుపతి, మేడి శంకర్, జి వెంకటేశం, జి వెంకటస్వామి, కె శ్రీధర్ స్వామి, టీజీవో, టీఎన్జీవో నాయకులు వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## భక్తులకు సౌకర్యవంతంగా గూడెం పుష్కర ఘాట్ ఏర్పాటు

**నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు**

**మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01:**

జిల్లాలోని గూడెం గోదావరి పుష్కర ఘాట్ ను భక్తులకు మరింత సౌకర్యవంతంగా, సుందరంగా తీర్చిదిద్దడం తో పాటు పర్యాటక ఆధ్యాత్మిక ప్రాధాన్యత పెంచేలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. జిల్లాలోని దండేపల్లి



మండలం గూడెం గోదావరి వద్ద 2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో పుష్కర ఘాట్ పనులకు మంగళవారం మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, జిల్లా మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ తో కలిసి భూమి పూజ నిర్వహించి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ప్రజల అవసరాలు, భక్తుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు, పోలీస్ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ ఈవో శ్రీనివాస్, జిల్లా ఆర్టిఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, సింగల్ విండో చైర్మన్ నాగభూషణం, ముత్యాల శ్రీనివాస్, జిల్లా ఆర్జీపిఆర్ఎస్ గడ్డం త్రిమూర్తి, కాంగ్రెస్ పార్టీ లక్షెట్టిపేట పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షాహిద్ అలీ, మండల అధ్యక్షుడు నలిమెల రాజు, మంచిర్యాల మున్సిపల్ కాంగ్రెస్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, జిల్లా నాయకులు పూర్ణచంద్రరావు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగల్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచముఖి ఆంజనేయ స్వామికి విశేష పూజలు

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బెల్లంపల్లి ఏసిపి, పట్టణ ఎస్ఐ దంపతులు**

**మందమర్రి, సెప్టెంబర్ 01 అక్షర కలం:**

పవిత్ర శ్రావణమాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పాలచెట్టు ప్రాంతంలో గల ప్రసిద్ధ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం విశేష పూజలు, అభిషేకాలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ దంపతులు, అదేవిధంగా పట్టణ ఎస్ఐ నరేష్ దంపతులు హాజరై స్వామివారికి విశిష్ట అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ కృష్ణ చైతన్య ఆచార్యులు మాట్లాడుతూ, పంచముఖి హనుమాన్ దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా ప్రతి మంగళవారం, శనివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఉదయం నుంచే ఆలయాన్ని తెరిచి, ప్రత్యేక పూజలు, అభిషేకాలకు నిర్వహిస్తున్నామన్నారు. శ్రావణమాసం సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో, పలు రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి, తమలపాకులు, సింధూరంతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం జరుగుతుందన్నారు. శ్రావణమాసంలో ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం, అభిషేకాలలో పాల్గొనడం వల్ల సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకమని, ప్రతి వారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, స్వామివారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఏసీపీ, ఎస్ఐ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం చేశారు. శ్రావణ మంగళవారం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ భక్తిమయ వాతావరణం నెలకొంది.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955